# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :117 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: మంగళవారం 02-07-2024 | పేజీలు:4 వెల: 2.00


## ఏపీలో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే బాధేస్తుంది

అమరావతి : చంద్రబాబు (చంద్రబాబు) ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 రోజుల నుంచి ఏపీలో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే బాధేస్తుందని మాజీ మంత్రి బొత్స, వైసీపీ నాయకుడు బొత్స సత్యనారాయణ (బొత్స సత్యనారాయణ) అన్నారు. ఆదివారం విజయనగరంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్షాలకు చెందిన పార్టీ కార్యాలయాలు(పార్టీ కార్యాలయాలు), నాయకులపై దాడులకు పాల్పడడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని అన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా పార్టీ కార్యాలయాల్లోకి అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఎంతవరకు సబబని ప్రశ్నించారు. గత ప్రభుత్వాల నుంచి ఏదేని పొరపాటు జరిగితే నోటీసులు అందించారు . వర్సిటీల్లో వీసీలను తొలగించాలని దౌర్జన్యాలకు దిగడం తప్పని అన్నారు. విద్యాశాఖలో నాపై వచ్చిన ఆరోపణలపై విచారణ చేసుకోగా కూటమి ప్రభుత్వానికి .

మూడువారాల్లోనే పదివేల కోట్లు అప్పు : వైసీపీ నాయకులు రవిచంద్రారెడ్డి

సంపద సృష్టిస్తామన్న చంద్రబాబు మూడు వారాల్లోనే పదివేల కోట్ల రూపాయల అప్పులు చేశారు

## రేవంత్ సర్కారు సరికొత్త నిర్ణయం.. ఊరూరా.. మీ సేవా!



హైదరాబాద్, తెలంగాణ ప్రభుత్వం మహిళల ఉపాధికి సరికొత్త ఆలోచనలు చేస్తోంది. ఇప్పటికే క్యాంటీన్లను నిర్వహించే కార్యక్రమాన్ని సీఎం రేవంత్?రెడ్డి మహిళలకు అప్పగించారు. ఈ క్రమంలో మరో కొత్త కార్యక్రమాన్ని ముందుకు తీసుకువస్తున్నట్టు తెలుస్తోంది. దీనిలో భాగంగా ఆన్?లైన్? సేవలను వినియోగించుకునేందుకు ఈ చాన్స్? ఇస్తున్నట్టు సమాచారం.ఆన్‌లైన్ ద్వారా ప్రభుత్వ, ప్రైవేట్‌కు చెందిన వందలాది సేవలందిస్తున్న మీ సేవా కేంద్రాలను ఊరూరా ఏర్పాటు చేయాలని రేవంత్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మహిళాశక్తి పథకం కింద రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు వీటిని మంజూరు చేయనున్నట్లు ప్రభుత్వ అధికారులు తెలిపారు.

**ఆగస్టు 15లోపు ప్రారంభించాలని..**

ఆగస్టు 15 నాటికి వీటిని ప్రారంభించాలని రేవంత్ సర్కార్ ఆలోచన చేస్తుంది. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 4,525 మీ సేవా కేంద్రాలున్నాయి. వీటిలో మూడు వేల వరకు నగర, పట్టణ ప్రాంతాల్లో ఉన్నాయి. రాష్ట్రంలో 12,769 గ్రామ పంచాయతీలుండగా వేయిన్నర వరకే గ్రామాలున్నాయి.ధ్రువీకరణ పత్రాలతో పాటు ఆధార్ సేవలు, దరఖాస్తులు , చెల్లింపులు సహా 150 కి పైగా ప్రభుత్వ, 600కు పైగా ప్రైవేటు కార్యకలాపాల కోసం గ్రామీణ ప్రాంతాల ప్రజలు పట్టణాలు, నగరాల్లోని కేంద్రాల వద్దకు వెళ్లాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మహిళాశక్తి పథకం కింద మీ సేవా కేంద్రాలను అందుబాటులోకి తేవాలని నిర్ణయించింది.

**విలేజ్ ఆర్గనైజేషన్ కోసం..**

విలేజ్ ఆర్గనైజేషన్ పేరిట మహిళా శక్తి మీ సేవ కేంద్రాలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తుంది. సెంటర్? ఏర్పాటుకు ?2.50 లక్షల రుణాన్ని స్త్రీ నిధి ద్వారా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంజూరు చేస్తుంది. వీటితో ప్రభుత్వాధికారుల పర్యవేక్షణలో పేరొందిన కంపెనీల నుంచి కంప్యూటర్లు, ప్రింటర్లు, జీపీఎస్, బయోమెట్రిక్ పరికరాలు , కెమెరా, ఇంటర్నెట్ కనెక్షన్ కొనుగోలు చేయాలి. కేంద్రాలు ప్రారంభమైన తర్వాత మహిళా సంఘాలు రుణాన్ని నెలనెలా తిరిగి చెల్లించాల్సి ఉంటుంది.

**ఆపరేటర్ల ఎంపిక, శిక్షణకు చర్యలు..**

స్త్రీనిధిలో స్థానికంగా ఉన్న గ్రామ పంచాయతీ, ప్రభుత్వ పాఠశాల, రైతు వేదిక అంగన్వాడీ కేంద్ర భవనాలు , ఇతర ప్రభుత్వ భవనాలు, వాటి ప్రాంగణాల్లో మీ సేవ కేంద్రానికి 10 అడుగుల పొడవు, పది అడుగుల వెడల్పుతో వసతి కల్పిస్తారు. ఈ నెలాఖరు వరకు ఆపరేటర్ల ఎంపిక అనంతరం వారికి నెలరోజుల పాటు శిక్షణ ఇచ్చి మౌలిక వసతులు కల్పించిన అనంతరం ఆగస్టు 15 నాటికి వాటిని ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది.

## పార్టీ మార్పుపై మాజీ మహిళా మంత్రి సంచలన వ్యాఖ్యలు!

హైదరాబాద్,తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీ ఆపరేషన్ ఆకర్ష్ ను వేగవంతం చేసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఒక ఎంపీ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ నేపథ్యంలో మాజీ మంత్రి, రంగారెడ్డి జిల్లా మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కూడా కాంగ్రెస్ పార్టీలో చేరతారని ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో పార్టీ మార్పుపై ఆమె స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు.తాను పార్టీ మారబోనని.. బీఆర్ఎస్ లోనే కొనసాగుతానని సబితా ఇంద్రారెడ్డి తేల్చిచెప్పారు. తాను కాంగ్రెస్ లో చేరుతున్నానని జరుగుతున్న ప్రచారం అవాస్తమన్నారు. సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ లో పోస్టు చేశారు. దయ చేసి ఇలాంటి తప్పుడు ప్రచారం చేయొద్దని ప్రసార మాధ్యమాలను కోరారు.తనకు కేసీఆర్ సముచిత స్థానం కల్పించారని సబితా ఇంద్రారెడ్డి గుర్తు చేశారు. కాబట్టి పార్టీ మారాల్సిన అవసరం తనకు లేదన్నారు. అసలు ఆ ఆలోచన కూడా లేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ లోనే కేసీఆర్ నాయకత్వంలో పనిచేస్తానని సబిత స్పష్టం చేశారు.దీంతో సబితా ఇంద్రారెడ్డి పార్టీ మారతారనే ప్రచారాలకు అడ్డుకట్ట పడింది. కాగా ఆమె తొలిసారి 2000 సంవత్సరంలో తన భర్త, మాజీ మంత్రి ఇంద్రారెడ్డి మరణించడంతో జరిగిన ఉప ఎన్నికలో చేవెళ్ల నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. ఆ తర్వాత 2004లోనూ విజయం సాధించారు. వైఎస్సార్ కేబినెట్ లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్ర హోం శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు.2009లో చేవెళ్ల ఎస్సీ రిజర్వుడ్ కావడంతో మహేశ్వరం



నియోజకవర్గానికి మారి అక్కడ నుంచి విజయం సాధించారు. మరోసారి వైఎస్సార్ కేబినెట్ లో మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి మంత్రివర్గాల్లోనూ పనిచేశారు.2014 ఎన్నికల్లో సబితా ఇంద్రారెడ్డికి బదులుగా ఆమె తనయుడు కార్తీక్ రెడ్డి చేవెళ్ల ఎంపీగా పోటీ చేశారు. అయితే ఎన్నికల్లో ఆయన ఓడిపోయారు. తిరిగి 2018లో సబితా ఇంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి మహేశ్వరం నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఆ తర్వాత ఆమె బీఆర్ఎస్ లో చేరి కేసీఆర్ మంత్రివర్గంలో మంత్రిగా పనిచేశారు. 2023లో ఎన్నికల్లో మహేశ్వరం నుంచి తొలిసారి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలుపొందారు.

## ఏపీలో ఉచిత బస్సు పథకంపై క్లారిటీ ఇచ్చేసిన ఏపీ సర్కార్



అమరావతి,ఏపీలో కొత్త సర్కారు కొలువు తీరి రెండు వారాలే అయినప్పటికి.. ఎన్నికల వేళ ఇచ్చిన హామీల అమలు విషయంలో త్వర.. త్వరగా నిర్ణయాలు తీసుకుంటున్న పరిస్థితి. ఇప్పటికే పింఛన్ల పంపిణీ పథకాన్ని షురూ చేసిన చంద్రబాబు.. ఇప్పుడు మిగిలిన పథకాల అమలు మీదా ఫోకస్ చేస్తున్నారు. మహిళలు ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఉచిత బస్సు పథకం అమలు మీద ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ పథకం అమలు త్వరలోనే ఉంటుందన్న వాదన వినిపిస్తోంది.ఇలాంటి వేళ.. ఏపీ రాష్ట్ర రవాణా.. యువజన క్రీడల మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి స్పందించారు. తాజాగా విశాఖపట్నానికి వచ్చిన ఆయన మాట్లాడారు. మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించే పథకాన్ని త్వరలోనే అందుబాటులోకి తెస్తున్నట్లుగా పేర్కొన్నారు. అంతేకాదు.. ఈ పథకం అమలు విశాఖపట్నం నుంచే షురూ అవుతుందన్న తీపికబురును వెల్లడించారు.ఉచిత బస్సు పథకం అమలవుతున్న కర్ణాటక.. తెలంగాణలలో ఏపీ ఆర్టీసీ అధికారులు అధ్యయనం చేస్తున్నారని.. త్వరలోనే డేట్ వెల్లడిస్తామని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం ఆర్టీసీని పూర్తిగా ప్రభుత్వంలోకి విలీనం చేయలేదని.. ఈ ప్రక్రియను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్న మంత్రి.. అవసరమైన మేరకు బస్సుల్ని పెంచుతామని స్పష్టం చేశారు. ఎలక్ట్రికల్ బస్సుల్ని అందుబాటులోకి తీసుకొస్తామన్న ఆయన మాటలు ఉచిత బస్సు పథకం అమలుపై ప్రభుత్వం ఎంత సీరియస్ గా ఉందన్న విషయాన్ని స్పష్టం చేస్తుందని చెప్పాలి.తెలంగాణలోనూ ఆరు గ్యారెంటీల పేరుతో ప్రచారం చేసిన పథకాల్లో మహాలక్ష్మి స్కీం కింద మహిళలకు ఉచితంగా బస్సు సౌకర్యాన్ని అందజేస్తున్న సంగతి తెలిసిందే. రేవంత్ సర్కారు ఫ్లాగ్ షిప్ కార్యక్రమాల్లో ఒకటైన దీనికి పెద్ద ఎత్తున ఆదరణ లభిస్తోంది. మహిళల నుంచి సానుకూల స్పందన రావటం తెలిసిందే. అయితే.. ఈ పథకాన్ని విపక్ష బీఆర్ఎస్ వ్యతిరేకించటం తెలిసిందే.

### బైడెన్ నాయకత్వంపై అనుమానాలు

వాషింగ్టన్, అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రాటిక్ పార్టీ అభ్యర్థిగా జో బైడెన్ స్థానంలో మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా భార్య మిషెల్ ఒబామాను బరిలో నిలుపుతారనే ఊహాగానాలు వెలువడు తున్నాయి. బైడెన్‌కు వయసు మీదపడడం, జ్ఞాపకశక్తి కోల్పోవడం వంటి చర్యల కారణంగా ఆయన స్థానంలో గట్టి నేతకోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటీవల జరిగిన తొలి ప్రెసిడెన్షియల్ డిబేట్‌లో బైడెన్ పలుమార్లు తడబాటుగా మాట్లాడటంతో ఆ పార్టీలో ఆందోళన వ్యక్తమవుతోంది. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో జరిగిన డిబేట్‌లో బైడెన్ తేలిపోయారనే విమర్శలు వస్తున్నాయి. అధ్యక్ష ఎన్నికల్లో పార్టీ విజయావకాశాలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని డెమోక్రాట్లు ఆందోళన చెందుతున్నారు. అధ్యక్ష రేసు నుంచి బైడెన్ తప్పుకోవా లనే డిమాండ్లు వస్తున్నాయి. అమెరికా అధ్యక్ష ఎన్నికలకు మూడు నెలలు ముందు ఆగస్టులో జరిగే డెమోక్రాటిక్ నేషనల్ కన్వెన్షన్‌లో ఆ పార్టీ అభ్యర్థిగా మిచెల్ ఒబామాను ప్రకటించే అవకాశాలు ఉన్నాయని డెమోక్రాట్లు అభిప్రాయపడుతున్నారు. 'తొలి డిబేట్‌లో బైడెన్ ఘోరంగా విఫలమయ్యారు. ఆయన తీరుతో దేశవ్యాప్తంగా డెమోక్రాట్లు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. డెమోక్రాటిక్ అభ్యర్థిగా బైడెన్‌ను తొలగించి మిచెల్ ఒబామాను బరిలో నిలపాలి. ఆగస్టులో జరిగే డెమోక్రాటిక్ నేషనల్ కన్వెన్షన్‌లో ఈ మార్పు జరుగుతుంది' అని యూఎస్ సెనెటర్ టెడ్ క్రజ్ పేర్కొన్నారు. డెమోక్రాటిక్ అభ్యర్థిగా బైడెన్ ఉండబోరని రిపబ్లికన్ పార్టీకి చెందిన సౌత్ కరోలినా మాజీ గవర్నర్ నిక్కీ హేలీ 'ఎక్స్'లో పోస్టు చేశారు. డిబేట్‌లో బైడెన్ మాట్లాడిన తీరు చూసినవారంతా షాకయ్యారని వివేక్

## దేశంలో అమల్లోకి కొత్త న్యాయచట్టాలు..




న్యూఢిల్లీ,న్యూఢిల్లీ రైల్వే స్టేషన్ సమీపంలో ఓ చిరు వ్యాపారిపై (వీధి వ్యాపారి) గత అర్ధరాత్రి ఎఫ్ఐఆర్ నమోదైంది. పోలీసులు గస్తీ నిర్వహించగా.. ఆ వ్యాపారి రోడ్డు మీద గుట్కా, వాటర్ బాటిల్స్ అమ్ముతూ వారికి కనిపించాడు. దానిని దుకాణం రోడ్డుగా అడ్డంగా ఉన్నదని, దానిని తీసేయాలని ఆ వ్యాపారికి చెప్పారు. ఎన్నిసార్లు చెప్పినట్లు అతను వినడు భారతీయ న్యాయ సంహిత క్రిమినల్ కోడ్‌లోని సె' 285.. కమలా మార్కెట్ పోలీస్ స్టేషన్‌లో అతనిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడిని బీహార్‌లోని పాట్నాకు చెందిన పంకజ్ కుమార్‌గా పేర్కొన్నారు. ఈ సెక్షన్ ప్రకారం.. రోడ్లను ఆక్రమించడం, దీనివల్ల ప్రమాదాలకు కారణం కావడం లాంటి చర్యలు నేరంగా పరిగణించి జరిమానా విధిస్తారు. జరిమానా రూ.5 వేల వరకు ఉంటుంది.

భారతీయ న్యాయ సంహిత, 2023 మొదటి ఎఫ్ఐఆర్ ఢిల్లీలోని కమ్లా మార్కెట్ పీఎస్‌లో నమోదైంది. న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లోని ఫుట్ ఓవర్ బ్రిడ్జి కింద అడ్డంపెట్టి విక్రయాలు జరిపినందుకు భారతీయ న్యాయ సంహిత %బ/ం% 285 వీధి వ్యాపారిపై కేసు నమోదు చేయబడింది.

**కొత్త చట్టాల్లోని కీలక నిబంధనలు ఇవే..**

–మైనర్‌పై సామూహిక దాడికి పాల్పడితే మరణ శిక్ష జీవిత ఖైదు నిబంధన. పిల్లలను అమ్మడం లేదా కొనడం క్రూరమైన నేరం.

–జీరో ఎఫ్ఐఆర్ విధానంతో ఒక వ్యక్తి పోలీసుస్టేషన్ పరిధితో సంబంధం లేకుండా ఏ స్టేషన్‌లో అయినా ఫిర్యాదు చేయవచ్చు. దీని ద్వారా ఏదైనా ఘటనను రిపోర్టు చేయడంలో లేదా చర్యలు ప్రారంభించడంలో ఆలస్యాన్ని నివారించవచ్చు.

–ఏదైనా సంఘటనను ఒక వ్యక్తి ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ ద్వారా ఫిర్యాదు చేయడానికి వీలుంది. పోలీసుస్టేషన్‌కు వ్యక్తిగతంగా వెళ్లాల్సిన అవసరం లేదు. దీని ద్వారా వేగవంతమైన ఫిర్యాదు ద్వారా అదే వేగంతో పోలీసులు తగిన చర్యలు తీసుకుంటే వెసులుబాటు ఉంటుంది.

–ఆరోగ్య రూపంలో సమన్లు ??జారీ చేయవచ్చు. దీని ద్వారా ప్రక్రియను వేగవంతం చేయడంతోపాటు పేపర్ వర్క్‌ను తగ్గిస్తుంది.

–వారి దాడి బాధితురాలు స్టేట్‌మెంట్‌ను ఆమె సంరక్షకురాలు లేదా బంధువు సమక్షంలోనే ఒక మహిళా పోలీసు అధికారి రికార్డు చేయాలి. వారం రోజుల్లో వైద్య నివేదిక రావాలి.

– మహిళలపై కొన్ని నేరాలకు సంబంధించి.. బాధితురాలి వాంగ్మూలాన్ని మహిళా మేజిస్ట్రేట్ ముందు నమోదు చేయాల్సి ఉంటుంది. వారు లేనిపక్షంలో మహిళా సిబ్బంది సమక్షంలో పురుష మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచాలి.

– ఏదైనా కేసులో నిందితులు, బాధితులు 14 రోజుల్లో ఎఫ్ఐఆర్, పోలీసు రిపోర్టు, చార్జిషీట్, స్టేట్‌మెంట్లు, ఇతర డాక్యుమెంట్ల కాపీలను పొందవచ్చు.

– క్రిమినల్ కేసుల్లో విచారణ పూర్తయిన తర్వాత 45 రోజుల్లో తీర్పు ఇవ్వాలి. విచారణ ప్రారంభమైన 60గా అభియోగాలు నమోదు చేయాలి.

– కేసు విచారణలో అనవసర జాప్యాలను నివారించేందుకు, సకాలంలో న్యాయం న్యాయస్థానాలు కూడా గరిష్ఠంగా రెండు వాయిదాలు మాత్రమే ఇవ్వబడ్డాయి.

– సాక్షుల భద్రత, వారి దృష్టిలో ఉంచుకొని సాక్షుల రక్షణ అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తప్పనిసరిగా అమలు చేయాలి.

– రాజద్రోహం స్థానంలో దేశద్రోహం అనే పదాన్ని చేర్చారు. వ్యవస్థీకృత నేరాలు, ఉగ్రవాద చర్యలను నిర్వచించారు. ఏదైనా కేసులో చేపట్టే తనిఖీలు, స్వాధీనాలను వీడియో రికార్డింగ్ చేయడం తప్పనిసరి.

– వివాహం పేరుతో మోసం చేయడం, మైనర్లపై సామూహిక దాడికి పాల్పడటం, మూక హత్యలు, చైన్‌తనాలు వంటి ఘటనలను పరిష్కరించేందుకు ప్రత్యేక నిబంధనలు.

–అరెస్టులలో బాధితులు తమ పరిస్థితి గురించి బంధువులకు లేదా స్నేహితులకు తెలియజేసే హక్కు ఉంటుంది. అరెస్టయిన వ్యక్తి తక్షణ సాయం పొందే వీలుంటుంది.

–అరెస్టు వివరాలను ప్రముఖంగా పోలీసుస్టేషన్లు, జిల్లా కేంద్రాల్లో డిస్ప్లే చేయాలి. దీని ద్వారా అరెస్టయిన వ్యక్తి బంధువులు, స్నేహితులు ముఖ్యమైన వారిని తెలుసుకోవచ్చు.

–దర్యాప్తును చేయడంలో భాగంగా తీవ్రమైన నేరాల విషయంలో ఫోరెన్సిక్ నిపుణులు తప్పనిసరిగా ఘటనాస్థలికి వెళ్లి ఆధారాలు సేకరించాలి.

–మహిళలపై నేరాల కేసుల్లో బాధితులు తమ కేసు పురోగతిపై 90 రోజుల్లోపు సమాచారం పొందేందుకు అర్హులు.

–మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల్లో బాధితులకు అన్ని దవాఖానల్లో ఉచితంగా ప్రథమ చికిత్స లేదా వైద్య చికిత్స.

– మరింత భద్రత కల్పించడం, దర్యాప్తులో పారదర్శకతను అమలు చేయడంలో భాగంగా దాడి కేసుల్లో బాధితురాలి స్టేట్‌మెంట్‌ను ఆడియో, వీడియో ద్వారా పోలీసులు నమోదు చేయాలి.

– మహిళలు, దివ్యాంగులు, దీర్ఘకాల వ్యాధిగ్రస్తులు, 15 ఏండ్లలోపు పిల్లలు, 60 ఏండ్ల పైబడిన వృద్ధులు పోలీసుస్టేషన్‌కు వెళ్లడం నుంచి మినహాయింపు ఉంటుంది. వారు నివాసం ఉంటున్న చోటే పోలీసుల సాయం పొందొచ్చు.

## ఏపీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు.. స్వయంగా అందజేసిన సీఎం బాబు



మంగళగిరి: ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ. మంగళగిరి పెనుమాక ఎస్టీ కాలనీలో సీఎం చంద్రబాబు నాయుడు (%జవీ% చంద్రబాబు నాయుడు) స్వయంగా లబ్ధిదారులకు పెన్షన్ నియోజకవర్గం. ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో కూటమి ఇచ్చిన హామీ మేరకు రూ.7 వేల పింఛన్ అందుబాటులోకి వచ్చింది. అనంతరం నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. కొత్త ప్రభుత్వంలో మొదటగా పెన్షన్ల పంపిణీకి శ్రీకారం చుట్టామన్నారు. ప్రజల జీవితాల్లో వెలుగు నింపడమే నిజమైన సంక్షేమమని చెప్పారు. వారి జీవన ప్రమాణాల పెంపులో మొదటి అడుగు పడిందని తెలిపారు. సమాజమే దేవాలయమని, ప్రజలే దేవుళ్లని ఎన్టీఆర్ చెప్పారని, ఆయన స్ఫూర్తితో తమ ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. పేదలపై శ్రద్ధపెడతామని, అనునిత్యం వినయంగా ఆలోచిస్తామని. ఆర్థిక అసమానతలు లేని సమాజం చూడాలన్నదే తన ఆలోచనని కలిగి ఉంది. దివ్యాంగులకు పింఛన్‌ను రూ.6 వేలు చేశామని చెప్పారు. వారికి చేయూతనివ్వడం సమాజం బాధ్యత చెప్పారు. నిత్యావసర వస్తువుల ధరలకు కళ్లెం వేయాల్సి. గత పాలకులు, అధికారులు సచివాలయ సిబ్బందితో పింఛన్ల పంపిణీ తమ వల్ల కాదన్నారని, నేడు 1.25 లక్షల మంది సచివాలయ సిబ్బందితో పంపిణీ జరుగుతుందన్నారు. తర్వలోనే 183 అన్నా క్యాంటిన్లు ప్రారంభిస్తామన్నారు. యువతకు ఉద్యోగాల కల్పన కోసం నైపుణ్య శిక్షణ ఇవ్వాలన్నారు. ప్రభుత్వానికి శక్తి వస్తే ప్రజలకు మరింత తిరిగి ఇచ్చేందుకు అవకాశం ఉందని చెప్పారు. తమది ప్రజా ప్రభుత్వమని, నిరంతరం ప్రజలకోసం పనిచేస్తారు.కాగా, ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటి వరకు పింఛనుదారులకు రూ.3 వేల చొప్పున అందుతుండగా.. సీఎం చంద్రబాబు తాజాగా ఆ మొత్తానికి రూ.4 వేలుగా చేశారు. దీనితోపాటు ఏప్రిల్ నుంచే పెంచిన దానిని అమలు చేస్తామన్న ఎన్నికల హామీ మేరకు ఏప్రిల్, మే, జూన్ నెలకు రూ.1,000 చొప్పున కలిపి మొత్తం రూ.7 వేలు నేడు పంపిణీ చేస్తున్నారు. మొత్తం 65.18 లక్షల మందికి పింఛన్ల పంపిణీ కోసం ప్రభుత్వం రూ.4,408 కోట్లు విడుదల చేసింది.

## మహిళలకు పశ్చిమ బెంగాల్ సురక్షితం కాదు

న్యూఢిల్లీ, పశ్చిమ బెంగాల్‌లో ఓ జంటపై జరిగిన దాడి వీడియో ప్రస్తుతం సంచలనంగా మారిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా (జేపీ నడ్డా) తాజాగా స్పందించారు. ఈ మేరకు పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ (మమతా బెనర్జీ) ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ఉంది. దీదీ రాష్ట్రంలో మహిళలు సురక్షితంగా లేరని.పశ్చిమ బెంగాల్ నుంచి ఓ భయంకరమైన వీడియో వెలుగులోకి వచ్చింది. మతం పేరుతో చేస్తున్న క్రూరత్వానికి ఈ ఘటన నిదర్శనమన్నారు. ఈ చర్యను వ్యతిరేకించకపోగా టీఎంసీ కేడర్, ఎమ్మెల్యేలు సమర్థిస్తున్నారని. ఉత్తర దినాజ్‌పూర్ ఇలా రాష్ట్రంలో ఏ ప్రాంతంలోనూ మహిళలకు భద్రత భద్రత. దీదీ పాలనలోని పశ్చిమ బెంగాల్ రాష్ట్రం మహిళలకు సురక్షితం కాదని (మహిళలకు పశ్చిమ బెంగాల్ సురక్షితం కాదు) అని పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఉదయం ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.పశ్చిమ బెంగాల్‌లో దారుణం చోటుచేసుకున్న విషయం తెలిసిందే. వివాహేతర సంబంధం పెట్టుకున్నారని ఆరోపిస్తూ ఓ జంటను కొంతమంది విచక్షణారహితంగా కొట్టారు. అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి చెందిన స్థానిక నాయకుడు (TMC నాయకుడు) తాజ్‌ముల్ నడిరోడ్డుపై వారికి బహిరంగ



శిక్ష విధించాడు. ఇద్దర్నీ రోడ్డుపై పడేసి చావబాదాడు. మహిళను జుట్టు పట్టుకొని కొట్టి, కిందపడేసి తన్నాడు. ఎంత వేడుకున్నా ఆ జంటను వదల్లేదు. ఈ అమానవీయ ఘటన ఉత్తర దినాజ్‌పూర్ జిల్లా చోప్రా పట్టణంలో జరిగింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. టీసీ నేతను అరెస్ట్ చేశారు.

## సంపాదకీయం

మంగళవారం 02-07-2024

# పివి ఆర్థిక విధానాలను పట్టించుకోని మోడీ !

ఇందిర ఎమర్జెన్సీని పదేపదే ప్రస్తావించి..కాంగ్రెస్‌ను ఇరుకున పెట్టే ప్రయత్నాలు చేస్తున్న ప్రధాని మోడీ.. ఆర్థిక సంస్కరణల విషయంపైనా ఆదే విధానం అవలంబిస్తే బాగుండేది. దార్శనికుడు దివంగత ప్రధాని పివి నరసింహారావు అనుసరించిన ఆర్థిక విధానాలను అవలోకనం చేస్తే మంచిది. ప్రపంచానికి ఆదర్శంగా మన ఆర్థిక విధానాలు అవలంభించి...కొడిగట్టిన భారత ఆర్థిక వ్యవస్థను దేదీప్యమానంగా వెలిగించిన మహోను భావుడు పాములపర్తి వెంకట నరసింహారావు అనడంలో సందేహం లేదు. గత పదేళ్లుగా దేశ ఆర్థికరంగం కుదేలయ్యింది. జిఎస్టీ గురించి పదేపదే గొప్పలు చెబుతున్న మోడీ రాష్ట్రపతి ప్రసంగంలోనూ దీనిని మరోమారు ప్రస్తావించారు. కానీ క్షేత్రస్థాయిలో జిఎస్టీ వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మాత్రం పట్టించుకోవడం లేదు. డాలర్ మారకం రేటు పెరుగుతోంది. వడ్డీరేట్లు పెరుగుతున్నాయి.నిత్యావసర ధరలు అమాంతంగా పెరుగుతున్నాయి. ఇలా ఎందుకు జరుగుతుందో పరిశీలన చేసే ఓపికా,చిత్తశుద్ధి ప్రధాని మోడీకి లేదు. ఆయనకు ఎవరు సలహాలు ఇస్తున్నారో కానీ దేశ ఆర్థిక వ్యవస్థ మాత్రం బతికి బట్టకట్టేలా లేదు. సామాన్యులు దర్జాగా బతకగలిగిన నాడే జిడిపి లెక్కలు బాగున్నట్లు గుర్తించాలి. సామాన్యులు ఇల్లు కట్టుకున్ననాడే మన ఆర్థిక వ్యవస్థ బాగున్నట్లుగా గుర్తించాలి. ఇవన్నీ మోడీకి తెలియవా అంటే తెలుసు. కానీ తెలుసుకుని బాగుచేద్దామన్న సంకల్పమే కానరావడం లేదు. మోడీ ఆర్థిక విధానాలపై వారి లెక్కలు వారికి ఉన్నాయి. వారంతా మేం బ్రహ్మాండగా పాలిస్తున్నామని అనుకుంటున్నారు. పదేళ్ల తరవాత కూడా చావుదప్పి కన్నులొట్టబోయినట్లుగా, బొటాబొటి మెజార్టీతో అధికారంలోకి వచ్చినా... ప్రజలంతా మోడీకి జై కొట్టారని భావిస్తున్నారు. కానీ మోడీ తీసుకుంటున్న నిర్ణయాలు సామాన్యులకు చేటుగా మారాయి. ఉదాహరణకు జిఎస్టీకి సంబంధించి తీవ్ర ప్రభావం చూపుతున్న నిర్ణయాలపై చర్చించడం లేదు. అప్పు చేసి, పొదుపు చేసుకుని హెల్త్ ఇన్సూరెన్స్, లైఫ్ ఇన్సూరెన్స్ కడుతున్నవారు జిఎస్టీ రూపంలో భారీగగా పన్నులు కట్టి నష్టపోతున్నారు. పాలసీలపై బాదుడు దారుణంగా ఉంది. పేద, మధ్య తరగతి ప్రజలు చెమటోడ్చి కడుతున్న పాలసీలపై 18 శాతం జిఎస్టీ కట్టించుకుంటున్నారు. ఇంతమొత్తంలో కట్టడం వల్ల సామాన్యులు కుదేలవుతున్నారు. దీనిపై ఎవరు కూడా చర్చించడం లేదు. ఇలాంటి బాదుళ్లు ఎన్నో ఉన్నాయి. వీటిని ఎక్కడా చర్చించడం లేదు. రాజనీతిజ్ఞత,ఆర్థిక సంస్కరణాలాభిలాష అన్నవి ప్రతిభ ఉండి అమలు చేయగల ధైర్యం ఉన్న నేతకు మాత్రమే సొంతం. ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నాటికి దేశాన్ని కుదిపి వేస్తున్న ఆర్థిక సంక్షోభాన్ని చాకచక్యం గా పరిష్కరించి, దేశానికి బంగారు బాట వేసిన ధీశాలి పివి నరసింహారావు. దేశానికి అవసరమైన ఆర్థిక,రాజకీయ సంస్కరణలతో ముందుకు సాగిన రాజనీతిజ్ఞుడు పీవీ. కానీ ఆయన సంస్కరణలను మరింత ముందుకు తీసుకుని వెళ్లేలా తరవాతి ప్రభుత్వాలు విఫలం అయ్యాయి. పదేళ్లపాటు యూపిఎ ప్రభుత్వంలో ప్రధానిగా ఉన్న నాటి ఆర్థికమంత్రి మన్మోహన్ సింగ్ కూడా మళ్లీ వీటిని సమర్థంగా ముందుకు తీసుకుని వెళ్లలేకపోయారు. నేటి ప్రధాని మోడీ హయాంలో కూడా ఆర్థిక విధానాలు సక్రమంగా అమలు కావడం లేదు. తాను తీసుకుని వచ్చిన జిఎస్టీ గురించి గొప్పలు చెప్పడమే తప్ప అవి ప్రజలపై ఏ మేరకు విష ప్రభావం చూపుతున్నాయో గమనించడం లేదు. బిజెపిలో ఉన్న నేతలు కూడా దీనిగురించి చర్చించడం లేదు. ఇప్పుడు ఎన్‌డిఎ పక్షాలు అయినా ఈ జిఎస్టీ బాదుడు గురించి చర్చించాలి. లేకుంటే వారిని కూడా ప్రజలు క్షమించారు. ఆర్థిక సంస్కరణ అన్నది ప్రజలను కష్టాలు, నష్టాల నుంచి గట్టెక్కించేలా ఉండాలి. కానీ జిఎస్టీతో కష్టాలు, నష్టాలే తప్ప ప్రజలకు ఒనగూరు తున్న ప్రయోజనం లేదు. బ్యాంకులు దివాళా తీయడం మొదలు, బ్యాంకులకు లక్షల కోట్లు ఎగవేసిన కొందరు విదేశాలకు ఉడాయించారు. ఇలాంటి మోసాలను నిరోధించేలా మోడీ చర్యలు తీసుకోలేక పోయారు. మరో పదేళ్లు మోడీ అధికారంలో ఉన్నా ఇవి సాధ్యపడవని గుర్తించాలి. బ్యాంకులకు రుణాలను ఎగవేసి, దేశాన్ని ముంచేసి పారిపోయిన వారిని వెనక్కి రప్పించి కఠిన చర్యలు తీసుకోవడంలో మోడీ విఫలం అయ్యారు. ఎందరో ఎంపిలు, మంత్రుల్లో ఆర్థిక ఎగవేతదారులుగా ఉన్నా వారిపై చర్యలు తీసు కోవడం లేదు. అందుకే ఆనాటి పరిస్థితులను నేటితో పోల్చుకోవాల్సి వస్తుంది. పివి తీసుకున్న నిర్ణయాల వల్ల సామాన్యులకు ఎంతో మేలు జరిగింది. ఆధునిక భారతంలో ఆర్థిక సంస్కరణలను మనదేశం అవలబిం చడం వల్లనే ఇవాళ మనమంతా ఈ స్థితిలో ఉన్నాం అని చెప్పుకోవడానికి దివంగత ప్రధాని పివి నరసింహా రావును నిత్యం స్మరించుకోవాల్సింది. ఆర్థిక సంస్కరణలను ప్రతిపాదించినప్పుడు యధావిధిగానే కమ్యూనిస్టులు వ్యతిరేకించారు. అయితే ఆయన ధైర్యంగా వీటిని ముందుకు తీసుకుని వెళ్లి అమలు చేసిన ధీశాలి. పివి సంస్కరణలతో ప్రపంచంతో వాణిజ్యం పెరగడమే గాకుండా,మన యువత విదేశాలకు చదువులకు, ఉద్యోగాలకు వెళ్లగలిగే అవకాశాలను అందిపుచ్చుకున్నారు. దేశం తీవ్ర ఆర్థికసంక్షోభంలో ఉన్నప్పుడు ,ఊహించని రీతిలో ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టి మార్కెట్ సరళీకరణ విధానాన్ని రూపొందించి భారత్‌కు మార్గాన్ని చూపారు. ఇప్పుడా మార్గంలోనే మన ఆర్థిక వ్యవస్థ నడుస్తోంది. ఆయన చూపిన బాట నుంచి పక్కకు తప్పినప్పుడల్లా మళ్లీ సంక్షోభాలు ఎదుర్కొంటున్నాం.సంక్షోభ సమయంలో, ఆర్థిక వ్యవస్థ గాడితప్పుతున్న నేపథ్యంలో, ప్రతి ఒక్కరికీ పీవీ ఆర్థిక సంస్కరణలే గుర్తుకు వస్తున్నాయి. రాజకీయాల్లో అరుదైన వ్యక్తిత్వాలు కలిగిన వారు బహు అరుదుగా వస్తుంటారని పివి ఆనాడే నిరూపించారు. అలాగే పదవుల కోసం వెంపర్లాడుతున్న నేటి రాజకీయాల్లో పదవులు వాటంతటవే వెతుక్కుంటూ రావడం...వాటికి వన్నె తేవడం కూడా పివికి మాత్రమే దక్కింది. ఆనాడు పివి అనే మహానుభావుడు ప్రధాని కాకుంటే భారత ఆర్థికస్థితి ఏమయ్యేదో అన్న భయం ఇప్పుడు కలుగుతోంది. అలాంటి మహానుభావుడు పివి రూపంలో భారతదేశానికి సాక్షాత్కరించడం కూడా దేశం చేసుకున్న అదృష్టంగా చూడాలి. భారతదేశ ఆర్థికి స్థితిగతులను బేరీజు వేసుకున్నప్పుడు పివికి ముందు పివి తరవాత అన్న లెక్కలు వేసుకునే స్థితి మనది. రాజకీయాల్లో రాణించడం కోసం ఎత్తులు పై ఎత్తులు వేస్తూ..ఎదుటి వారిని బురిడీ కొట్టించడం అవసరమైతే ప్రత్యర్థులను మట్టుపెట్టడం లాంటి నేటితరం రాజకీయాల్లో అరుదైన వ్యక్తిత్వం కలిగిన మహానుభావుడు దివంగత పివి నరసింహారావు. ఆయన పాలనా సంస్కరణలతో దేశానికి అలాగే కాంగ్రెస్ పార్టీకి చరిత్రలో లిఖించదగ్గ ఘట్టాలను అందించారు. రాజకీయాల్లో స్థితప్రజ్ఞత ఉన్న అరుదైన నేతల్లో పివి ముందుంటారు. ఆయన స్వార్థం కోసం ఏనాడూ రాజకీయాలు చేయలేదు. అలాగే ఆయనలోని స్వార్థం దేశానికి మంచి చేయాలన్న తపన తప్ప మరోటి కాదు. అపర చాణుక్యుడు అంటూ ఆయనను కీర్తించినా రాజకీయాల కోసం తన చాణక్యాన్ని ఎప్పుడూ ప్రదర్శించలేదు. రాజకీయాలను ఆమూలాగ్రం ఔపోసన పట్టిన ఘటికుడు ఆయన. అందుకే వాటిని అర్థం చేసుకుని అందుకు అనుగుణంగా పాలన చేసి..తిరుగలేని నేతగా రుజువు చేసుకున్నారు.

# జగన్ ఎందుకంతలా పట్టుబడుతున్నారు..?

అమరావతి : ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రస్తుతం గడ్డుకాలం నడుస్తోంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైసిపి ఆవిర్భావం తర్వాత ఎప్పుడూ లేనంత ఘోర పరాభవాన్ని చవిచూసింది. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో 175 కు 151 సీట్లు గెలుచుకున్న అంతెత్తు ఎగిసిన జగన్ పార్టీ 2024 ఎన్నికల్లో కేవలం 11 సీట్లు మాత్రమే సాధించి అధ:పాతాళానికి పడిపోయింది. తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి చరిత్రను 164 తిరగరాస్తూ... ప్రస్తుతం ఈ కూటమి ఆంధ్ర ప్రదేశ్ లో పాలన సాగుతోంది. అయితే వైసిపి కేవలం 11 సీట్లకే పరిమితం కావడంతో ఆ పార్టీ ప్రతిపక్ష హెూదా దక్కుతుందా..? లేదా..? అన్న చర్చ సాగుతోంది. తర్వాత అత్యధిక సీట్లు కూటమి వైసిపినే... కాబట్టి ప్రతిపక్ష హెూదా కోసం నాయకులు వైఎస్ జగన్ తో పాటు ఆ పార్టీ కోరుతున్నారు. కానీ మొత్తం అసెంబ్లీ సీట్లలో కనీసం పదిశాతం సీట్లు సాధిస్తేనే ప్రతిపక్ష హెూదా దక్కుతుంది... వైసిపికి ఆ సంఖ్యాబలం లేదుకాబట్టి దానికి అర్హత లేదని కూటమి ప్రభుత్వ వాదన. ఇప్పటికే వైఎస్ జగన్ ను ప్రతిపక్ష నేతగా గుర్తించబోమని స్పీకర్ అయ్యన్నపాత్రుడు, అసెంబ్లీ శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ చెప్పారు. ప్రభుత్వం కుదరదంటున్నా వైఎస్ జగన్ ప్రతిపక్ష హెూదా కోసం పట్టుబడుతున్నారు. ఇటీవల తనను ప్రతిపక్ష నేతగా గుర్తించాలంటూ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నకు లేఖ రాశారు. కనీసం ఇన్ని సీట్లు వస్తేనే ప్రతిపక్ష హెూదా రాజ్యాంగంలో గానీ, సభా ప్రవర్తనా నియమావళిలో గానీ లేదని పేర్కొన్నారు. 1984లో 543 లోక్ సభ స్థానాలకు ఎన్నికలు జరిగితే టీడీపీ 30 సీట్లు గెలుచుకుంది... ఇది మొత్తం సీట్లలో పదిశాతం కాకపోయినా టీడీపీ నేత పర్వతనేని ఉపేంద్రను ప్రధాన ప్రతిపక్ష నేతగా గుర్తించారని గుర్తుచేశారు. ఇక 194లో కూడా ఇలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 294 సీట్లకు గాను కాంగ్రెస్ 26 సీట్లు మాత్రమే ఉన్నాయి... ఇలా కనీసం 10 శాతం సీట్లు లేకపోయినా కాంగ్రెస్ ను ప్రతిపక్షంగా గుర్తించారని... 2015లో ఢిల్లీ అసెంబ్లీలోనూ ఇలాగే కేవలం 3 సీట్లున్న బీజేపీకి ప్రతిపక్ష హెూదా దక్కిందని వైఎస్ జగన్ గుర్తుచేశారు. కాబట్టి అధికార పార్టీ తర్వాత ఏ పార్టీకయితే ఎక్కువ సీట్లుంటాయో దానికి ప్రతిపక్ష హెూదా కల్పించడం సాంప్రదాయకంగా వస్తోందని... దానిని కొనసాగించాలని స్పీకర్ అయ్యన్న పాత్రుడు వైఎస్ జగన్. ప్రభుత్వం ససేమిరా అంటున్న వైఎస్ జగన్ ఎందుకంత తాపత్రయ పడుతున్నారు? ప్రతిపక్ష నేతకు ఏమైనా పవర్స్ ఉంటాయా? అన్న చర్చ రాజకీయ వర్గాల్లోనే కాదు ప్రజల్లోనూ మొదలయ్యింది. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష హెూదా గురించి తెలుసుకుంది.

**అసలు ఏమిటీ ప్రతిపక్ష హెూదా :**

ప్రజాస్వామ్య పాలనలో దేశ పార్లమెంట్, రాష్ట్రాల అసెంబ్లీలదే కీలక పాత్ర. ప్రభుత్వ చట్టాలు, పాలనాపరమైన నిర్ణయాలకు వీటి ఆమోదం తప్పనిసరి. ప్రజలచేత ప్రత్యక్షంగా ఎన్నుకోబడ్డ ప్రతినిధులే పార్లమెంట్, అసెంబ్లీల్లో సభ్యులుగా



ఉంటారు. అయితే అధికార పార్టీ, ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకుండా నిలువరించడమే ప్రతిపక్షం. గతంలో ప్రభుత్వ తప్పులను ఎత్తిచూపడమే ప్రతిపక్షం పని. అధికార పార్టీ తర్వాత అత్యధిక సీట్లు దక్కిన పార్టీ లోక్ సభలోనూ, అసెంబ్లీలోనూ ప్రతిపక్షంగా పనిచేస్తుంది. సాధారణంగా పార్టీల అధినేతలనే ప్రతిపక్ష నేతలుగా గుర్తించారు...కానీ ఇది నిజం కాదు. సభలో సరైన సంఖ్యాబలం కలిగి స్పీకర్ చేత గుర్తింపబడితేనే వారు పతిపక్ష నేతలు... ఇలా కాకుండా తమ పార్టీ ఎమ్మెల్యేలను ముందుండి నడిపేవారిని ఫ్లోర్ లీడర్ అంటారు... వీరిని ఆయా పార్టీలు నియమించుకుంటాయి. ప్రతిపక్ష నేతను మాత్రం తగిన సంఖ్యాబలం కలిగిన పార్టీ సూచించిన వ్యక్తిని స్పీకర్ చేస్తారు.

**ప్రతిపక్ష నేతకు అధికారాలు ఉంటాయా..?**

ప్రతిపక్ష నేతగా స్పీకర్ ద్వారా గుర్తింపు పొందిన నాయకుడికి ప్రత్యేక అధికారాలు, సౌకర్యాలు ఉంటాయి. ప్రతిపక్ష నేతకు మంత్రితో సమానమైన హెూదా, గౌరవం దక్కుతుంది... వీరికి ప్రోటోకాల్ కూడా వుంటుంది. మంత్రులకు ఇచ్చే స్థాయిలోనే అలవెన్సులు, వేతనాలు, వుంటాయి. అంటే అధికార పార్టీకి చెందినవారు కాకపోయిన ప్రతిపక్ష నేత ఓ మంత్రిపొందే సౌకర్యాలన్నీ పొందుతారన్నమాట. ఇక పార్లమెంట్, అసెంబ్లీ మావేశాల సమయంలో ప్రతిపక్ష నేతలకు ముందువరుసలో సీటు కేటాయిస్తారు. లోక్ సభలో అయితే ప్రధాని, అసెంబ్లీల్లో అయితే ముఖ్యమంత్రి తర్వాత ప్రతిపక్ష నేతకు ఎక్కువగా మాట్లాడే అవకాశం దక్కుతుంది. పార్లమెంట్, అసెంబ్లీ కమిటీల ఏర్పాటు సమయంలో ప్రతిపక్ష నేత అభిప్రాయాన్ని తీసుకున్నారు. ప్రత్యేక గదిని, సిబ్బందిని కూడా ప్రతిపక్ష నేతకు కేటాయిస్తారు. మంత్రి స్థాయిలోనే ప్రతిపక్ష నేతకు సెక్యూరిటీ వుంటుంది. ఇలా కొందరు అధికారులు వస్తారు... ప్రోటోకాల్ వుంటుంది... తగిన గౌరవం దక్కుతుంది కాబట్టి వైసిపి అధినేత వైఎస్ జగన్ ప్రతిపక్ష హెూదా కోరుతున్నారు. ఆయన ప్రతిపక్ష నాయకుడిగా అయితేనే అసెంబ్లీకి వచ్చే అవకాశాలుంటాయి... లేదంటే ఆయన సమావేశాలకు దూరంగా వుండవచ్చు. సాధారణ ఎమ్మెల్యేగా వైఎస్ జగన్ అసెంబ్లీ రావడం అనుమానమే.

# అందరికీ వైద్యం!



న్యూఢిల్లీ,డెబ్బై ఐదు సంవత్సరాల స్వాతంత్ర్యం తర్వాత కూడా అందరికీ వైద్యం కలగానే మిగిలింది. 144 కోట్లకు పైనే జనాభా కలిగిన మన దేశంలో ప్రజారోగ్యానికి ఖర్చు పెడుతున్నది జిడిపిలో 1.35 శాతం మాత్రమే అంటే చాలా ఆశ్చర్యంగా ఉంటుంది. పేద దేశమైనటువంటి క్యూబా తన జాతీయ ఆదాయంలో 12 శాతం ప్రజారోగ్యం కోసం ఖర్చు పెడుతుంది. బ్రిటన్, అమెరికా, స్వీడన్, జపాన్, జర్మనీ తదితర దేశాలు తమ జిడిపిలో దాదాపు పది శాతం ఖర్చు పెడుతున్నాయి. ప్రభుత్వం బడ్జెట్‌లో అవసరమైన నిధులు కేటాయించింది. డాక్టర్ల ఖాళీ స్థానాలను భర్తీ చేయవద్దు. మిషన్లను బాగు చేయలేదు. ప్రభుత్వ ప్రోత్సాహం ప్రైవేట్ ఆసుపత్రుల వైపే వుండటం వలన ధర్మాసుపత్రులు ధర్మానికి నడుస్తున్నాయి. దిక్కులేనివారు, అప్పు పుట్టనివారు, ప్రైవేట్ ఆసుపత్రుల ఖర్చులను భరాయించలేని వారికే ప్రభుత్వ వైద్యం దిక్కైంది.

**వైద్యం వ్యాపారమైంది**

మొత్తం 706 మెడికల్ కాలేజీలున్నాయి. అందులో 386 ప్రభుత్వ కళాశాలలు, 320 ప్రైవేటు మెడికల్ కాలేజీ లున్నాయి. లక్షకు పైగా ఎంబిబిఎస్ సీట్లున్నాయి. అందులో సగం సీట్లు ప్రభుత్వ కాలేజీలోనూ మరో సగం సీట్లు ప్రైవేటు కాలేజీల్లో ఉన్నాయి. ప్రతి సంవత్సరం దాదాపు లక్ష మంది డాక్టర్లవుతున్నారు. లక్ష ఎంబిబిఎస్ సీట్లకు 24 లక్షల మంది నీట్ పరీక్ష రాశారు. ప్రభుత్వ కాలేజీల్లో ఫీజులు లక్షల్లో వసూలు చేయడానికి పూనుకుంటున్నారు. సీటు కొని ఎంబిబిఎస్ పూర్తయ్యేసరికి కోటి రూపాయలు ఖర్చవుతుంది. పోస్ట్ గ్రాడ్యుయేట్ స్పెషలిస్ట్ అవ్వాలన్నా, ఎక్స్ రే, అల్ట్రా సౌండ్ లాంటి మిషన్లు కొని ఆసుపత్రి ప్రారంభించాలన్నా మరి కొన్ని కోట్లు పెట్టుబడి పెట్టాలి. పెట్టుబడి లాభాలను కోరుకుంటుంది. లాభాలు రావాలంటే రోగుల దగ్గర నుండి రాబట్టాలి. కోట్ల రూపాయలు ఖర్చు పెట్టిన వైద్యుడు, ప్రాక్టీసు పెట్టిన మొదటిరోజు నుండి, అసలు, వడ్డీ ఎట్లా రాబట్టాలా అనే ఆలోచనలోనే వుంటాడు. వైద్యులకు–రోగికి మధ్య డబ్బు ప్రమేయం లేనప్పుడే అందరికీ మెరుగైన వైద్యం లభిస్తుంది.వైద్య వృత్తిలోకి, హాస్పిటళ్లు వైద్య రంగంలోకి విదేశీ పెట్టుబడులు ప్రవేశించడం వైద్యం వ్యాపారం కావడానికి మరో కారణం. దాంతో ప్రభుత్వాసుపత్రుల శిక్షణ, కుటుంబ వైద్యుల శిక్షణను కేంద్రం హాస్పిటళ్లు ఆక్రమించేశాయి. అపోలో హాస్పిటల్స్ భారతదేశంలోనే పూర్తి స్థాయి కార్పొరేట్ హాస్పిటల్‌గా అభివృద్ధి చెందింది. 10,000 పడకలతో 73 ఆసుపత్రులు ఉన్నాయి. విదేశీ పెట్టుబడుల అపోలోలో ఎక్కువగా వుంది.

మణిపాల్ హాస్పిటల్స్ భారతదేశంలో రెండవ అతి పెద్ద హాస్పిటల్ చైన్. దాని వెబ్‌సైట్ ప్రకారం, డజనుకు పైగా నగరాల్లో 33 కంటే ఎక్కువ మల్టీ–స్పెషాలిటీ హాస్పిటళ్లను నిర్వహిస్తోంది. సింగపూర్ మల్టీ నేషనల్ కంపెనీ టెమా సెక్ మణిపాల్ హాస్పిటల్స్‌లో తన వాటాను 2023లో 59 శాతం పెంచింది. పారు, ఇతర పెట్టుబడిదారుల వాటాలను కొనుగోలు చేసింది. దీని విలువ 4.6 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఆస్టార్ డీఎమ్ హెల్త్ కేర్ లిమిటెడ్ అనే మల్టీ నేషనల్ కంపెనీ సౌదీ, ఖతార్, జోర్డాన్, కువైట్, ఇండియాలలో వున్నది. ఇది రమేష్ హాస్పిటళ్లతో విలనమైంది. మార్కెట్ కేపిటలైజేషన్ రూ. 17,588 కోట్లు.

**వైద్యం ఖరీదైపోయింది**

అమెరికా, అమెరికా యూరప్ దేశంలోని ఆధునిక వైద్య పద్ధతులు, ఆధునిక పరికరాలన్నీ మన దేశంలో అందుబాటులో ఉన్నాయి. వ్యాధి నిర్ధారణకు సైన్స్ ఇతోధికంగా ఉపయోగపడింది. ఇదివరకు అసాధ్యం అనుకున్నటువంటి అనేక జబ్బులకు మందులు కనుక్కోగలిగారు. వివిధ రకాలైన ఆపరేషన్లు కొత్త పరికరాలతో సులువుగా చేయగల్గుతున్నాయి. నూతన చికిత్సా అభ్యాసాన్ని కనుగొన్నారు. ఫిజిక్స్ అభివృద్ధి కావడం వలన లాపరోస్కోపిక్ సర్జరీ, రోబో సర్జరీ, న్యూయర్ మెడిసిన్ అభివృద్ధి అయ్యాయి. సైన్స్ విజయం వైద్యంలో రోగ నిర్ధారణకు, చికిత్సకు అవకాశం లేని అవకాశాలను కల్పించింది. ఇటువంటి అత్యాధునిక వైద్యం ఆసుపత్రులలోనే లభ్యమవుతుంది. విశాల ప్రజానీకానికి ఉపయోగపడవలసిన సైన్స్, వ్యాపార సంస్థల చేతుల్లోకి వెళ్ళింది. వైద్యం సరుకైంది. వైద్యం వ్యాపారమై, ఖరీదైపోయింది. కొద్దిమంది ధనవంతులు ఎంత ఖర్చయినా భరించి రోగాల నుంచి బయట పడుతున్నారు. మరణాన్ని వాయిదా వేస్తున్నారు. రోగం వచ్చి హాస్పిటల్లో చేరితే ఆస్తులు అమ్ముకోవాల్సిందే అనేది సామాన్య ప్రజల అనుభవం. వైద్య ఖర్చులు భరించలేక ప్రతి సంవత్సరం కోట్లాది మంది పేదరికం జారిపోతున్నటువంటి అవస్థ అందరికీ తెలిసిందే. సంవత్సరానికి ఆరు కోట్ల మంది ప్రజల వైద్య ఖర్చులు భరించలేక పేదరికంలోకి నెట్టబడుతున్నారని ఓ సర్వే చెప్తున్నది.

**మందుల తయారీలోనూ, కబ్జా**

మొత్తం ఆరోగ్య వ్యయంలో ఖర్చు వాటా 29.6 శాతం వుంది. మేధో సంపత్తి హక్కులు, పేటెంట్ చట్టాలు, ప్రపంచ వాణిజ్య ఒప్పందాల పేరున మందులు ఖరీదు రోజురోజుకూ పెరిగిపోతుంది. మందుల కంపెనీల లాభాలు ప్రతి సంవత్సరం పెరుగుతూనే ఉన్నాయి. మందుల రేట్లు పెరుగుతూనే వున్నాయి. లాభాలు పెంచుకోవటం కోసం అడ్డదారులు తొక్కుతున్నారు. నాసిరకం మందులు, నకిలీ మందులను అరికట్టని ప్రభుత్వాన్ని ఏమీ చేయలేని పరిస్థితిలో ప్రజలు ఉన్నారు. పేటెంట్ పేరుతో మందుల ధరలు విపరీతంగా పెంచుకుంటూ పోతున్న కంపెనీలను అదుపు చేసే శక్తి ప్రభుత్వానికి లేదు. తక్కువ ధరకు నాణ్యమైన మందులను అందించిన ఐడిపిఎల్ లాంటి ప్రభుత్వ సంస్థలను మూసేశారు. ముడి సరుకుగా బేసిక్ ట్యాన్‌లో కొని, మిల్లీ గ్రాములతో మందులను తయారు చేసి భారీ లాభాలను సంపాదిస్తున్న కంపెనీలకు ప్రభుత్వం ప్రోత్సాహాన్నిస్తోంది. అడ్డదారులకు అండగా వుండటం కోసం పాలకవర్గ పార్టీలకు కోట్ల రూపాయలను మందులు ఇస్తున్నారు. మద్యం కుంభకోణంలో అరెస్టయిన అరబిందో ఫార్మా డైరెక్టర్లలో ఒకరు మొత్తం రూ.52 కోట్లకు ఎలక్టోరల్ బాండ్లను కొనుగోలు చేసిన డబ్బు సగానికి పైగా భారతీయ జనతా పార్టీకి వెళ్ళినట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. భారతీయ జనతా పార్టీకి (బిజెపి) రూ.34.5 కోట్లు, భారత రాష్ట్ర సమితికి (బిఆర్ఎస్) రూ.15 కోట్లు, పార్టీకి (టిడిపి) రూ.2.5 కోట్లు తెలుగుదేశం విరాళంగా అందజేసింది. మందుల పరిశ్రమ ఎలక్టోరల్ బాండ్లను కొనుగోలు చేయాల్సిన అవసరం ఏమిటి? సామాన్య వ్యాపార లాభాల కోసం కాదు కదా. నాణ్యతా ప్రమాణాలను పాటించకుండా మందులు తయారు చేసి, ప్రజల ప్రాణాలతో చెలగాడటం కోసమే. మందు క్వాలిటీ తగ్గినా పర్వాలేదు. లాభాలు అమాంతంగా పెరగాలి. అసలు మందు ఉంటే రోగం తగ్గుతుంది. మందులో మందే లేకపోతే రోగం తగ్గదు. రోగం తగ్గకపోతే బాధ్యత డాక్టర్‌దే! డాక్టర్ పని పట్టాల్సిందే అంటూ భౌతిక దాడులు పెరుగుతున్నాయి. పెరిగిన వైద్య ఖర్చులకు బాధ్యత డాక్టర్‌దే అని ప్రజలు నిర్ధారించడం కొసమెరుపు.

**క్యూబా ఆదర్శం**

డాక్టర్ల సంఖ్య తక్కువగానే ఉంది. వెయ్యి మంది జనాభాకి 2.6 అంటే ముగ్గురు కూడా లేరు. అదే క్యూబాలో వెయ్యి మంది జనాభాకి 8.4 దాదాపు 9 మంది ఉన్నారు. బ్రిటన్, క్యూబా లాంటి అనేక దేశాలలో, డాక్టర్లందరూ ప్రభుత్వాసుపత్రుల్లోనే పని చేస్తారు. ప్రజల మధ్య నివాసిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండటమే క్యూబా దేశ ప్రత్యేకత. బ్రిటన్‌లో కూడా డాక్టర్లందరూ ప్రభుత్వం లోనే పనిచేస్తున్నారు. కానీ అమెరికా, ఇండియా, జపాన్‌లో డాక్టర్లు ఎక్కువ మంది ప్రైవేట్ ప్రాక్టీస్ లోనే వుండటం వలన పేద ప్రజలకి అందుబాటులో లేరు. పట్టణాలలో ఎక్కువమంది డాక్టర్లు, స్పెషలిస్టులు ఉ

# సేంద్రియ వ్యవసాయామే ఆరోగ్యానికి రక్ష

నిజామాబాద్,రోజురోజుకూ తగ్గిపోతున్న భూసారాన్ని కాపాడుకోకపోతే భవిష్యత్తులో పంటలు పండాలంటే చాలా కష్టంగా మారే పరిస్థితులు కన్పిస్తున్నాయి. రసాయన ఎరువుల వాడకం వల్ల దుష్ఫలితాలు వస్తున్నారు. అనేకరకాలన క్యాన్సర్ వంటి రోగాల బారిన పడుతున్నాం. సేంద్రియ ఎరువుల ను అశ్రద్ధ చేస్తూ.. అధిక దిగుబడుల కోసం విచ్చలవిడిగా రసాయన ఎరువులు వినియోగిస్తుండడంతో భూసారం క్రమంగా కనుమరుగవుతోంది. దానిని కాపాడుకోకపోతే రైతులకు తీవ్ర నష్టం కలిగే ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించారు. సేంద్రియ వ్యవసాయం పెరగకుంటే భూసారం తగ్గి భూములు వ్యవసాయానికి పనికిరాకుండా పోతాయని వ్యవసాయ నిపుణలు హెచ్చరిస్తున్నారు. రైతులు విరివిగా రసాయన ఎరువుల వాడకం వల్ల ఏటేటా భూసారం తగ్గిపోతుందన్న ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వానకాలం పంటలు వేసే సమయం ఆసన్నమైనందున భూసారాన్ని కాపాడడం కోసం పచ్చిరొట్ట ఎరువుల వాడకం వల్ల కలిగే లాభాలు, ఉండాల్సిన లక్షణాలు, రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని అన్నారు. శువుల ఎరువులు తక్కువ అవుతున్న తరుణంలో పచ్చిరొట్టను పైర్లసాగులో భాగం చేసుకోవడం తప్పనిసరని అన్నారు. అధిక దిగుబడులే లక్ష్యంగా రైతులు విపరీతంగా రసాయన మందులను వినియోగి స్తున్నారు. దీంతో భూమి క్రమంగా తన సారాన్ని కోల్పోతోంది. దీనివల్ల అధిక దిగుబడులు రాకపోగా పంటలకు నష్టం కలగడం, భవిష్యత్తులో పూర్తిగా భూమి నిస్సారం కావడం వంటి ప్రమాదాలు పొంచి ఉన్నాయి. ఈ పరిస్థితులను అధిగమించి సుస్థిరమైన దిగుబడులు, పొందాలంటే భూసారాన్ని కాపాడడం ఒక్కటే మార్గం. అందుకోసం సేంద్రియ ఎరువులను పోషకాల యాజమాన్యాల్లో భాగం చేయాల్సిన అవసరం ఉంది. పచ్చిరొట్ట వాడడం వల్ల భౌతిక, రసాయన, జీవ లక్షణాలు వృద్ధి చెందుతాయి. తక్కువ ఖర్చుతో ఎక్కువ మోతాదులో సేంద్రియ ఎరువులు అందించే అవకాశం ఉంది. నేలకు నీటిని, పోషకాలను నిలుపుకునే శక్తి పెరుగుతుంది. నేల గుల్లబారి మురుగునీటి వ్యవస్థ మెరుగు పడుతుంది. నేలలో సూక్ష్మజీవులు పెరుగుతాయి. అనేక జీవ రసాయన చర్యలు జరిగి పోషకాలు మొక్కలకు అందుతాయి. చీడపీడల ఉధృతిని తగ్గిస్తాయి. పచ్చిరొట్ట తరువాత వేసే పైర్లకు 25 శాతం నత్రజని తగ్గించవచ్చు. చౌడు నేలలు కూడా సారవంతంగా మారుతాయి. ఆ నేలల్లోనూ ఉత్పాదకత పెంచుకోవచ్చు. త్వరగా పెరిగి ఎక్కువగా పచ్చిరొట్టను అందిస్తుంది. పీచుపదార్థం తక్కువగా ఉంటుంది. త్వరగా కుళ్లి భూమిలో కలిసేటట్లు చేస్తుంది. పుష్పజాతి పంటలు ఎంపిక చేసుకుంటే వేరు బుడిపెల ద్వారా గాలిలో నత్రజని స్థిరీకరిస్తుంది. లోతైన వేరు వ్యవస్థ కలిగి నీటి ఎద్దడిని తట్టుకునేలా చేస్తుంది. కలుపు మొక్కలను అరికడుతుంది. అన్ని రకాలైన నేలల్లో పెరిగి నమ్మకమైన దిగుబడిని ఇచ్చేలా చేస్తుంది. చౌడు భూములు, వరి పండించే భూములకు జీలుగులు అనుకూలం. తేలికపాటి ఇసుక నేలల్లోనూ సాగు చేయెుచ్చు. ఉరుబుడిపెలు ఎక్కువగా ఉ ండి నత్రజనిని ఎక్కువ స్థిరీకరిస్తుంది.ఒక టన్ను పచ్చిరొట్టలో సుమారు 6 కిలోల నత్రజని 1 నుంచి 1.5 కిలోల భాస్వరం, 5 కిలలో పొలాషియం లభిస్తాయి.జనుమును అన్ని రకాల నేలల్లో సాగు చేయెుచ్చు. పచ్చిరొట్ట పశు గ్రాసానికి ఉపయోగ పడుతుంది. ఎకరాకు 12 నుంచి 14 కిలోల విత్తనాల చల్లుకోవాలి. పూత దశలో కలియదున్నడం వల్ల ఎకరానికి సుమారు 4 నుంచి 5 టన్నుల పచ్చిరొట్ట లభిస్తుంది. దీనిని ప్రతి ఒక్కరూ నాటుకోవాలని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు.

# ఉర్రూతలూగించిన వందేమాతరం

కోల్‌కతా,స్వాతంత్ర్యోద్యమంలో కోట్లాది భారతీయులను ఉర్రూతలూగించిన వందేమాతరం గీత రచయిత బంకించంద్ర చటర్జీ. ఆనందమఠం అనే నవలలో మాతృభూమిని దుర్గాదేవితో పోలుస్తూ ఈ స్తోత్రాన్ని వ్రాశారు. ఆయన బెంగాలీ భాషలో ఇంకా అనేక నవలలు, కథలు, కథానికలు రచించారు. బంకించంద్ర జూన్ 27, 1838న బెంగాలు రాష్ట్రంలోని నైహతి అనే గ్రామంలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు యాదవ చంద్ర చటర్జీ, దుర్గాదేవి. యాదవ చంద్ర చటర్జీ మిడ్నాపూర్ జిల్లాలో డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేశారు. బంకించంద్ర విద్యాభ్యాసం హుగ్లీ మరియు కలకత్తాలో జరిగింది. 1857లో కలకత్తా ప్రెసిడెన్సి కాలేజి నుంచి డిగ్రీ పొందారు. తండ్రివలేనే బంకించంద్ర కూడా డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేశారు. 1891లో డిప్యూటీ మెజిస్ట్రేటుగా పదవీ విరమణ చేశారు. వారి ఉద్యోగ సమయంలో ఎప్పుడు బ్రిటిష్ అధికారులకు తలవంచలేదు. బెంగాలీ భాషలో మొదటి నవల దుర్గేష్ నందిని 1865లో బంకించంద్ర రచించారు. 'బంగదర్శన్' అనే మాస పత్రికను ఏప్రిల్ 1872లో ఆయన ప్రారంభించారు. వందేమాతర గీతం అనగానే బంకించంద్ర ఛటర్జీ స్ఫురినిస్తారు.ఆ ప్రఖ్యాత రచయిత ఒక సందర్భంలో రామకృష్ణ పరమహంసను దర్శించుకోగా, 'నీ జీవన లక్ష్యం ఏమిటి? ' అనడిగారాయన. 'కుటుంబ పోషణ' అన్నారు బంకించంద్ర. పరమహంస తీవ్రంగా స్పందిస్తూ 'ముల్లంగి తింటే ఆ త్రేన్పులే వస్తాయి. సంసారమే సర్వమని భావిస్తే ఆలోచనలు ఇలాగే ఉంటాయి' అని, ఆధ్యాత్మిక జీవన ప్రాముఖ్యం గురించి చెప్పారు. పరమహంస సాంగత్యంతో బంకించంద్రుని ఆలోచనా ధోరణెళి మారిపోయింది. మనసు ప్రాపంచిక విషయాల నుంచి ఆధ్యాత్మికత వైపు మరలి, క్రమంగా వేదాంతిగా మారిపోయారు. లౌకిక కథనాలతో కూడిన సాహిత్యాన్ని వదిలేశారు. దైవచింతన పెంచుకుని ఆధ్యాత్మిక రచనలు చేస్తున్న రోజుల్లో ఒకసారి బంకించంద్ర తీవ్ర అనారోగ్యం పాలయ్యారు. అయినా శరీర అస్వస్థతను పట్టించుకోకుండా ఆధ్యాత్మిక గ్రంథ పఠనంలో లీనమయ్యారు. అప్పుడో ప్రముఖ వైద్యుడు వారి ఇంటికి వచ్చి 'ఔషధం' తీసుకోకపోతే ఎలా ప్రాణాపాయాన్ని కొనితెచ్చుకుంటారా? !' అంటూ హెచ్చరించారు. దానికి స్పందిస్తూ బంకించంద్ర 'మందులు తీసుకోకపోవటమేంటి! రోజూ ఒక ఔషధాన్ని వాడుతున్నానే!' అన్నారు. వైద్యుడు ఆశ్చర్యంగా 'ఏదీ చూపండి' అనడిగారు. 'ఇదిగో' అంటూ చెంతనే ఉన్న భగవద్గీత చూపి, 'పారమార్థిక అన్వేషణకే కాదు, ప్రాపంచిక రుగ్మతలకూ ఇంతకంటే దివ్య ఔషధం లేదు' అన్నారు.

# చైనా సరిహద్దుల్లో విషాదకర ఘటన

లద్దాఖ్, చైనా సరిహద్దుల్లో విషాదకర ఘటన చోటుచేసుకుంది. కేంద్ర పాలిత ప్రాంతం లద్దాఖ్ లోని వాస్తవాధీన రేఖ సమీపంలో గల న్యోమా–చుషుల్ ప్రాంతంలో భారత సైన్యం విన్యాసాలు చేస్తుండగా ఆకస్మిక వరదలు సంభవించాయి. ఈ ఘటనలో ఐదుగురు జవాన్లు ప్రాణాలు కోల్పోయారు.లేహ్‌కు 148 కిలోమీటర్ల దూరంలోని బోధి నదిలో శనివారం తెల్లవారుజామున ఈ ప్రమాదం చోటుచేసుకుంది. విన్యాసాల్లో భాగంగా యద్ధ ట్యాంక్‌లతో నదిని దాటుతుండగా ఈ వరదలు సంభవించాయి. దీంతో నదిలో నీటి ఉధృతి పెరిగి టీ–72 ట్యాంక్ మునిగిపోయింది. అందులోని ఐదుగురు జవాన్లు నదిలో కొట్టుకుపోయారు. అప్రమత్తమైన సైన్యం వెంటనే సహాయక చర్యలు చేపట్టింది. జవాన్ల కోసం నదిలో గాలించింది. అయితే, దురదృష్టవశాత్తూ ఈ ప్రమాదంలో వారంతా ప్రాణాలు కోల్పోయినట్లు రక్షణశాఖ అధికారులు వెల్లడించారు.

# కుటుంబ వ్యవస్థే బలం!

తిరుపతి, సమాజ శ్రేయానికి కుటుంబ శ్రేయమే బలమైన పునాది. ప్రధానంగా హైందవ కుటుంబ సభ్యుల్లో అన్నదమ్ములు, అక్కచెల్లెళ్లది ఎంతో కీలకమైన పాత్ర. వీరి ఐకమత్యం, అనురాగంమీదనే కుటుంబ గౌరవం, ఆధారపడిఉంది. అందువల్ల మనమంతా భగవంతుడిపై నమ్మకంతో పాటు,,కుటుంబగౌరవాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. అప్పుడే మన మానసిక స్థితి బలంగా ఉంటుంది. భారతదేశ కుటుంబ వ్యవస్థ ఎంతో బలమైనదే కాకుండా పవిత్రమైనది కూడా! అంతేకాదు అది ఆదర్శవంత మైనది కూడా. పూర్వం, సమష్టి కుటుంబంలో తల్లిదండ్రుల నీడలో అన్నదమ్ములు, అక్కచెల్లెళ్లు, కొడుకులు, కోడళ్లు అంతా కలిసి పరస్పరసహకారంతో, ప్రేమాభిమానాలతో పదిమందీ మెచ్చుకునే విధంగా, సుఖశాంతులతో, ఏ పొరపొచ్చాలు లేకుండా జీవితం కొనసాగించేవారు. ఎప్పుడు ఏ సమస్య వచ్చినా ఒకరినొకరు సంప్రదించుకొంటూ తమంతట తామే పరిష్కారమార్గాన్ని తెలుసుకునేవారు. కాలాంతరాన సమష్టి కుటుంబాల సంఖ్య బాగాతగ్గి వ్యష్టి కుటుంబాల సంఖ్య పెరగడం మొదలైంది. అందుకు కారణాలనేకం. విద్య, ఉపాధి, వివాహం, వివాదం– ఏదైనా కావచ్చు. మానవసంబంధాలకు, అనుబంధ, బాంధవ్యాలకు విఘాతం ఏర్పడటం ఎంత మాత్రం వాంఛనీయం కాదు. భారతీయ కుటుంబాలకు కొన్ని మూలాలున్నాయి, విలువలున్నాయి. కుటుంబ బలమే ప్రేమను, ఐకమత్యాన్ని, ఖ్యాతిని పెంపొందించగలుగుతుంది. కరోనాలాంటి సమయంలో మరింత బలంగా మన మనసు పనిచేస్తుంది. కుటుంబ వ్యవస్థ ఎంత బలంగా ఉంటే సమాజాం అంత బలంగా ఉంటుంది.

# ఎందుకు పైకి లేపుతున్నట్లు ?

హైదరాబాద్,తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి టీడీపీని కోరి పైకి లేపుతున్నారా. ఆయన తాజాగా చేస్తున్న కామెంట్స్ చూస్తే అదే నిజం అనిపిస్తోంది అని అంటున్నారు. ఆయన ఇటీవల చేసిన వ్యాఖ్యలు రాజకీయ చర్చకు దారి తీస్తున్నాయి. తెలంగాణా ఎన్నికల్లో టీడీపీ పోటీ చేసి ఉంటే వారికి పది శాతం ఓటు షేర్ వచ్చి ఉండేదని రేవంత్ రెడ్డి అనడం తెలంగాణా వాదులకు రుచించడం లేదు అని అంటున్నారు.టీడీపీ అన్నది తెలంగాణాలో ముగిసిన అధ్యాయం అన్నది తెలంగాణావాదుల భావన. తెలంగాణాలో ఏమి స్టేక్ ఉంది టీడీపీని అని వారు ప్రశ్నిస్తున్నారు. టీడీపీ 2014 నుంచి గ్రాఫ్ పడిపోతూ 2018 నాటికి పూర్తిగా తగ్గిపోయిన నేపథ్యంలో అప్పటి నుంచి గత అయిదేళ్లగా పెద్దగా యాక్టివిటీ కూడా పొలిటికల్ గా లేని నేపథ్యంలో ఎలా పది శాతం ఓటు షేర్ వస్తుందని ప్రశ్నిస్తున్నారు. అది ఎక్కడ నుంచి వస్తుందని కూడా డౌట్లు వ్యక్తం చేస్తున్నారు.రేవంత్ రెడ్డి ఈ విషయంలో టంగ్ స్లిప్ అయ్యాడని వారు అంటున్నారు. ఎందుకు అంటే కాంగ్రెస్ కి టీడీపీ బద్ధ శత్రువు. అది కూడా జాతీయ స్థాయిలో మరో బద్ధ శత్రువు అయిన బీజేపీతో కలసి ఎన్డీయేలో టీడీపీ ఉంది అని అంటున్నారు. ఈ విషయంలో అన్నీ తెలిసేనా రేవంత్ రెడ్డి టీడీపీ గ్రాఫ్ పెంచే పని చేస్తున్నారు అని విస్మయం వ్యక్తం చేస్తున్నారు.నిజానికి టీడీపీ కాంగ్రెస్ కి ఎదురు నిలిచి ఉంది. 2019 తరువాత అనేక కార్యక్రమాలు ఎన్డీయే ప్రభుత్వానికి వ్యతిరేకంగా జాతీయ స్థాయిలో కాంగ్రెస్ నిర్వహిస్తే కూడా టీడీపీ ముఖం చాటేసింది అని గుర్తు చేస్తున్నారు. రేవంత్ రెడ్డి అకస్మాత్తుగా టీడీపీని పొగడడం ఎందుకు అన్న చర్చ ఢిల్లీ స్థాయిలో కూడా కాంగ్రెస్ పెద్దల మధ్య సాగుతోంది అని అంటున్నారు.అదే విధంగా తెలంగాణా రాజకీయాల్లో ప్రాబల్యం ఉన్న దక్షిణ తెలంగాణా ప్రాంతానికి చెందిన రెడ్లు అంతా ఎందుకు టీడీపీని భుజాల మీద మోయాలి అని అంటున్నారు. వారు ఈ విషయంలో అసంతృప్తినే వ్యక్తం చేస్తున్నారు అని అంటున్నారు. రేవంత్ టీడీపీకి 10 పర్సెంట్ ఓటు షేర్ ఇవ్వడాన్ని సైతం తప్పు పడుతున్నారు.అసలు తెలంగాణా రాజకీయ ముఖ చిత్రం మీద టీడీపీ ఇపుడు లేదు కదా అని అంటున్నారు. ఎక్కడ నుంచి తెచ్చి పది శాతం ఓట్లు ఇస్తారని ప్రశ్నిస్తున్నారు. టీడీపీ అన్నది తెలంగాణా రాజకీయాల్లో ఉన్న ప్రాంతీయ సమీకరణల వల్ల మనలేదని అనేక ఎన్నికల ఫలితాలు రుజువు చేశాయని అంటున్నారు. టీడీపీ తానుగా ఎంతగా జాతీయ పార్టీ అని చెప్పుకున్నా అది ఫక్తు ప్రాంతీయ పార్టీ అని అందరికీ తెలుసు.దాని మూలాలు అన్నీ ఆంధ్రాలోనే ఉన్నాయి. దానికి అక్కడే బేస్ ఉంది. ఒక విధంగా చెప్పాలీ అంటే ఆంధ్రా పార్టీగానే టీడీపీని తెలంగాణాలో చూస్తారు. అలాంటి టీడీపీని మళ్లీ పైకి లేపి తెలంగాణా రాజకీయాల్లో ప్రభావితం అయ్యేలా చేస్తే అది తాజా పార్లమెంట్ ఎన్నికల్లో పూర్తిగా చతికిలపడిన బీఆర్ఎస్ కి కొత్త ఊపిరులు ఊదినట్లుగా అవుతుందని అంటున్నారు.యాంటీ ఆంధ్రా స్లోగన్ తో తెలంగాణ మీద ఆంధ్రుల రాజకీయ పెత్తనం అని కేసీఆర్ కొత్త నినాదం తీసుకుని జనాల్లోకి వెళ్ళి బలపడతారు అని అంటున్నారు. అదే సమయంలో తెలంగాణలో టీడీపీ ఎంట్రీ వల్ల కాంగ్రెస్ కి వీసమెత్తు రాజకీయ లాభం కూడా ఉండదని అంటున్నారు.మొత్తానికి రేవంత్ రెడ్డి చేసిన ఆ వ్యాఖ్యల వల్ల కాంగ్రెస్ కే పెద్ద దెబ్బ అవుతుందని విశ్లేషిస్తున్నారు. ఒక విధంగా చెప్పాలీ అంటే అది రేవంత్ రెడ్డి రాజకీయ భవిష్యత్తుకు కూడా మంచిది కాదు అని అంటున్నారు. ఆయన పూర్వాశ్రమం టీడీపీ. ఆ ముద్రను ఆయన చెరిపేసుకోవడం వల్లనే కాంగ్రెస్ పీసీసీ చీఫ్ గా చాన్స్ ఇచ్చింది. సీఎం గా కూడా బ్రహ్మాండమైన అవకాశం అందుకున్నారు. రాజకీయంగా ఆయన యువకుడి కిందనే లెక్క. దాంతో తనకు దక్కిన అవకాశాన్ని పది కాలల పాటు జాగ్రత్తగా వాడుకోకుండా ఈ తరహా వ్యాఖ్యలు చేయడం వల్ల పాత అనుమానాలు ముద్రలు మళ్లీ వెంట తెచ్చుకుని పొలిటికల్ గా టార్గెట్ అవుతారని అంటున్న వారూ ఉన్నారు.

# డిజిటలీకరణకు సన్నాహాలు

ఆదిలాబాద్ : వ్యవసాయ రంగాన్ని మరింత ప్రోత్సహించి సాంకేతిక రంగాన్ని అమల్లోకి తెచ్చేందుకు డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. జాతీయ స్థాయిలో పైలట్ ప్రాజెక్టు కింద అమలు చేయడానికి రూ.2800 కోట్ల బడ్జెట్ ను కేటాయించింది. ఈ పథకం ద్వారా రైతులు సాగు చేసే పంటలు, సాగు విస్తీర్ణం తదితర అంశాలు క్షేత్ర స్థాయిలో పరిశీలించి డిజిటల్ విధానంలో నమోదు చేయనున్నారు. రైతులకు అందించే సబ్సిడీ పథకాలు, వ్యవసాయ యాంత్రీకరణ కార్యక్రమాలు కూడా పారదర్శకంగా అమలు చేసేందుకు అవకాశం ఉంది. అలాగే రైతుల సమస్యలు పరిష్కారానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

వ్యవసాయ రంగంలో సాంకేతిక విప్లవం

డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ పథకం ద్వారా వ్యవసాయ రంగంలో సాంకేతిక విప్లవం రానుంది. పంటల సాగు, ఒక్కో రైతుకు క్షేత్రస్థాయిలో పంట విస్తీర్ణం ఎంత ఉందనే అంశంపై డిజిటల్ క్రాప్ సర్వే ను అమలు చేయనున్నారు. జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టం (జిఐఎస్), క్యాడస్ట్రల్ (నిర్ణీత సాగు విస్తీర్ణం కలిగిన పంట క్షేత్రం) , గ్లోబల్ పొజిషనింగ్ సిస్టం (జిపిఎస్) ద్వారా అధికారులు, సాంకేతిక సిబ్బంది పంట క్షేత్రాల వివరాలు నమోదు చేయనున్నారు. డిజిటల్ క్రాప్ సర్వే ను ఈ ఖరీఫ్ సీజన్ నుండి 12 రాష్ట్రాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేస్తుండగా, పైలట్ ప్రాజెక్టు అనంతరం పూర్తిస్థాయిలో కార్యాచరణ రూపొందించి అమలు చేయనున్నారు.

బహుళ ప్రయోజనాలు

ఈ పథకం ద్వారా రైతులకు బహుళ ప్రయోజనాలు ఉన్నాయి. సాగు వివరాలు, రైతుల వివరాలు ఆన్లైన్లో నమోదు చేయనున్నారు. వాటి ఆధారంగా ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి, పీఎం ఫసల్ బీమా యోజన తదితర పథకాలను సక్రమంగా అమలు చేసే అవకాశం ఉంటుంది.

# ఈసారి బడ్జెట్ స్పీడ్ పట్టాలపైనే

న్యూఢిల్లీ,మౌలిక సదుపాయాల రంగంపై బడ్జెట్లో కేటాయింపులు ఎక్కువ కాకుండా నెమ్మదించాలని ఆశ రైల్వే రంగం పై మాత్రం వచ్చే బడ్జెట్లో కేటాయింపులు ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. కనీసం ఎలా లేదనుకున్నా ఆర్థికంగా ప్రభుత్వం చేయూత ఇవ్వక తప్పదు. దేశ జిడిపిలో 3.4% అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాల రంగానికి 202425 ఆర్థిక సంవత్సర మధ్యంతర బడ్జెట్లో రూ. 11.11 లక్షల కేటాయింపులు జరిగాయి. ఇప్పుడు పూర్తిస్థాయి బడ్జెట్లో కేటాయింపులు మధ్యతరహా బడ్జెట్లో ప్రకటించిన స్థాయితో సమానంగా ఉండవచ్చు. ఆ కేటాయింపులు 2.6 ట్రిలియన్ కోట్ల రూపాయల వరకు ఉండవచ్చునని రైల్వే మంత్రిత్వ శాఖకు చెందిన ఒక అధికారి అంచనా ప్రకారం.గత ఫిబ్రవరిలో 202425 మధ్యంతర బడ్జెట్ సమర్పించినప్పుడు మంత్రి నిర్మలా ఆర్థిక సీతారామన్ మౌలిక సదుపాయాల కల్పనలో కేంద్ర ప్రగతిని సాధించినట్టు ప్రకటించారు. రైల్వేస్కు అదనపు నిధులు రూ. 10,000 కోట్లు కాకుండా గ్రాస్ బడ్జెట్ సపోర్టు (జిబిఎస్)గా రూ. 2,52,200 కోట్లు నిధులు కల్పించారు. 202223 ఆర్థిక సంవత్సరంలో రూ.1.37 లక్షల కోట్ల స్థూల బడ్జెట్ మద్దతు ఉండగా, అంతకు ముందు సంవత్సరం అనుసరించిన బడ్జెట్ ట్రెండే కొనసాగుతోంది. ఈ కేటాయింపు 201314 ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన మొత్తం కంటే తొమ్మిది రెట్లు ఎక్కువ సీతారామన్ ప్రకటించారు.ఇప్పుడు ఫిబ్రవరి నాటి మధ్యతరగతి బడ్జెట్లో కొన్ని రంగాలకు ప్రాధాన్యత ఇచ్చారు. రైల్వే కారిడార్లు, పిఎం గతిశక్తి పథకం కింద మూడు ప్రధార రైల్వే కారిడార్లు పేర్కొన్నారు. ఇవన్నీ లాజిస్టిక్ సామర్థ్యాన్ని మెరుగుపర్చడం, ఖర్చులను తగ్గించడం వంటివి లక్షలతో కూడుకున్నాయి.కారిడార్లలో ఎనర్జీ, మినరల్, సిమెంట్ కారిడార్లు, పోర్ట్ కనెక్టివిటీ కారిడార్లు, హైట్రాఫిక్ డెన్సిటీ కారిడార్లు, రైల్వే అప్లు ఉన్నాయి. రైల్వే వ్యవస్థను ఆధునీకరించే అవకాశం ఉంది 40 వేల సాధారణ రైలు బోగీలను వందేభారత్ ప్రమాణాలతో మార్పు చేయనున్నారు. రాబోయే 25 సంవత్సరాలలో లక్ష కిలో మీటర్ల అంచనా వేయాల్సిన అవసరం ఉంది. మరిన్ని సరకుల తరలింపు రోడ్ల నుండి రైల్వేలకు మారే అవకాశం ఉంది. 15 సంవత్సరాలలో 7000 నుండి 8000 కొత్త రైలు సెట్లను కొనుగోలు చేయడానికి రూ. లక్ష కోట్ల ప్రణాళికను ప్రతిపాదించారు. ఇప్పుడు పూర్తి స్థాయి బడ్జెట్ సమర్పిస్తారు కాబట్టి ఈ మౌలిక సదుపాయాల రంగానికి ఆర్థిక ప్రోత్సాహం కొనసాగిస్తారన్న ఆశలు కనిపిస్తున్నాయి. మధ్యంతర బడ్జెట్లో రోడ్లు, జాతీయ రహదార్ల నిర్మాణానికి రూ. 2.78 ట్రిలియన్ కోట్లు కేటాయించారు. ఈ నిధులు దాదాపు పూర్తి కావాల్సి ఉంది. రైల్వేకు భారీ కేటాయింపులు అవసరం. రైల్వేలపై ఖర్చు చేయడంలో మాంద్యం పనికి రాదు.



ఎందుకంటే రవాణా ఖర్చును జిడిపి శాతం ప్రకారం తగ్గించాలన్న లక్షం నెరవేర్చక తప్పదు. రైల్వే మౌలిక సదుపాయాలకు సంబంధించి వ్యాగన్లు, కోచ్లు, సిగ్నలింగ్, కొత్త లైన్లు, గేజ్ మార్పిడి, హైస్పీడ్ రైళ్లు ఈ విధంగా ప్రతి ఒక్కసారి భారీగా పెట్టుబడి పెట్టవలసి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.పశ్చిమ బెంగాల్లో ఇటీవల జరిగిన ఘోర రైలు ప్రమాదం, కవచ్ ఆటోమేటిక్ రైలు భద్రత వ్యవస్థ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. మూలధన వ్యయం (కాపెక్స్) మాటల్లో చెప్పాలంటే జిబిఎస్ (గ్రాస్బడ్జెటరీ సపోర్టు) వాటా గత కొన్నేళ్లుగా పెరుగుతోంది. అదే సమయంలో అదనపు బడ్జెట్ వనరులు (ఐబిఆర్) తగ్గాయి. ఈ మేరకు ఐఆర్ఎఫ్సి, ఇనిస్టిట్యూషనల్ ఫైనాన్సింగ్, ఎఫ్డిఐ, పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్షిప్లు అన్నీ ఐబిఆర్లో సమన్వయం కావాల్సి ఉంటుంది.ఐబిఆర్ దిశగా కేటాయింపులు చేయడమంటే పెట్టుబడులు పెట్టడంలో ప్రభుత్వం ఆలస్యం చేసే అవకాశం ఉంటుంది. బడ్జెట్ మద్దతుతో ఎక్కువ నిధులు ఖర్చు చేయడానికి వీలవుతుంది. ఈ విషయంలో ప్రభుత్వం కూడా సీరియస్గా నిధుల ఖర్చును నియంత్రించగలుగుతుంది. ఈ నేపథ్యంలో రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా రికార్డు స్థాయిలో రూ. 2.11 ట్రిలియన్ కోట్లు డివిడెండ్ రూపంలో ప్రభుత్వానికి అందించడానికి సిద్ధమవుతోంది. ఈ ప్రభుత్వం అత్యంత నైపుణ్యంగా ఖర్చు చేయవలసి వస్తుంది. భారీ వినియోగానికి, ఉన్నతమైన పెట్టుబడి ప్రణాళికలకు మధ్య సమతూకం పాటించక తప్పదు. పూర్తి బడ్జెట్లో కేటాయించిన నిధులు కొంత వరకు ప్రైవేట్గా వినియోగించడానికి మళ్లిస్తారన్న భయాందోళనలు మొదట్లో తలెత్తాయి. ఫలితంగా రోడ్లు, రైల్వేలు వంటి రంగాలకు నిధుల ఖర్చులో కోత కనిపిస్తుంది. కానీ ఇప్పుడు ఆయా రంగాలకు నిధుల కేటాయింపునకు ఎక్కువ అవకాశాలు కనిపిస్తున్నాయి.

# భాగవత్తి మరో చేయగలరా?



న్యూఢిల్లీ,బిజెపి జాతీయ నాయకులైన వాజ్పేయీ, అద్వానీ వారిని సైతం లెక్కించే వారు కాదు. పూర్తిగా తన బలాన్ని, యుక్తులను నమ్ముకున్నవాడు. కాలం కలిసి వచ్చి అవన్నీ చెల్లుబాటు అయ్యాయి కూడా. ప్రధాని అయినాక పరిస్థితి గురించి చెప్పనక్కర్లేదు. ఈ విధమైన సుదీర్ఘ నేపథ్యం దృష్ట్యా ప్రస్తుత ప్రస్తుత ఫలితాలను గురించి గాని, భాగవత్ వ్యాఖ్యల గురించి గాని పట్టించుకోనక్కర్లేదని భావించవచ్చునా? దానితో పాటు, తనంతట సర్దుబాటు అవసరమనుకుంటే అవి తానే తిరిగి పుంజుకోగలరని నమ్మవచ్చునా? సర్దుబాట్లు అవసరమని భావించే దానిని పైకి చూపకుండా, భాగవత్ విమర్శల కారణంగా ఆ పని కనిపించకుండా, మౌనంగా తన పద్ధతిలో తాను క్రమంగా చేయగలనా?లోక్సభ ఎన్నికల ఫలితాలు జూన్ 4న, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రచార తీరుపై ఆర్ఎస్ఎస్ సర్సంఘ్ చాలక్ మోహన్ భాగవత్ వ్యాఖ్యలు 10వ తేదీ వెలువడిన దరిమిలా ప్రభావాలను ఇప్పటి వరకు చూసిన వారికి నిరాశ కలుగుతోంది. ఫలితాల రోజున, భాగవత్ ప్రసంగం రోజున చాలా మంది కాకపోయినా ఎంతో కొంత ఆశించారు. కానీ జూన్ నెల ముగుస్తున్న సమయానికి ఎవరు ఆశించిన మార్పు ఏమీ కనిపించడం లేదు.ఎన్నికలలో మోడీకి కోరుకున్న ఫలితాలు రానట్లు అందరూ గుర్తించిందే. పార్టీ సీట్లు పెరగలేదు సరికదా పోయిన మారుకన్న తగ్గి, స్వంత మెజారిటీ కూడా కోల్పోయింది.ఎండిఎ పరిస్థితి కూడా అంతే అయింది. అధికారానికి వచ్చేందుకు మోడీకి మొదటి సారి కూటమి బలం తప్పలేదు. ప్రజలలో మద్దతు కోల్పోవడం అందుకు కారణమని తెలుసుకోలేనివాడు కాదాయన. అట్లా మద్దతు ఎందుకు తగ్గిందనేది కూడా గ్రహించలేనివాడు కాదు. అటువంటప్పుడు ఎవరైనా ఏమని భావిస్తున్నారు. ఆ ఎదురు దెబ్బల నుంచి పాఠాలు నేర్చుకుని తన శిక్షణలో తగు మార్పులు చేసుకోగలరని, పరిపాలనలో వ్యక్తిగత శైలిలో, రాజకీయ ధోరణిలో, ఫలితాలు వెలువడినప్పటి నుంచి మూడు వారాలకు పైగా గడిచిపోయాయి. మరి ఇంత కాలంలో ఏ విషయంలోనైనా, ఏ మాత్రమైనా మార్పు కనిపించిందా?భాగవత్ విషయం చూద్దాము. ఆయన నాగపూర్ తమ సంస్థ ప్రధాన మోడీ గురించి, బిజెపి గురించి చేసిన బహిరంగ వ్యాఖ్యలు దేశ విదేశాలలో పెద్ద సంచలనం సృష్టించాయి. మోడీపై ఆ సంస్థ అధినేత ఆయన 2001 14 మధ్య ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గాని, 2014 నుంచి దేశ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు ఈ విధమైన కఠిన వ్యాఖ్యలు చేయలేదు. మొన్నటి వాలే బహిరంగంగా అంతకన్న చేయలేదు. అందుకే అవి అంత సంచలనమయ్యాయి. పరివార్ వర్గాల్లో కలవరం సృష్టించాయి. వ్యక్తిగతంగా మోడీ నుంచి బయటకు స్పందనలైతే ఏవీ లేవుగానీ, అవి ఆయనను తప్పక వత్తిడికి గురి చేసి ఉంటాయి. భాగవత్ వ్యాఖ్యల వాస్తవ ప్రభావం ఏదైనా ఉందా? అందువల్ల మోడీలో మార్పులు ఉన్నాయా? అన్నవి అసలు ప్రశ్నలు. కానీ ఇంత వరకు ఏ మార్పులూ వెల్లడి కావడం లేదు.చివరకు తేలుతున్నదేమంటే, మోడీపై ఎన్నికల ఎదురు దెబ్బల ప్రభావం లేదు. సంఘ పరివార్ అధినేత బహిరంగ విమర్శల ప్రభావమూ లేదు. అంతేకాదు, ఆయన లోపల ఏమి ఆలోచిస్తున్నారో తెలియదు గాని, బయటకు మాత్రం ఏమీ జరగనట్లు అంతా షరా మామూలుగా తన వెనుక ధోరణిలోనే వ్యవహరిస్తున్నారు. అందుకు కారణం ఏమై ఉండవచ్చు? మోడీకి గుజరాత్ రోజుల నుంచి కూడా ఒంటరి పోకడలు వ్యక్తి అని, అహంకారి అని, సంఘ పరివార్ను సైతం లెక్క చేయరని పేరున్నది.బిజెపి జాతీయ నాయకులైన వాజ్పేయీ, అద్వానీ ఇతరులను సైతం లెక్కించే వారు కాదు. పూర్తిగా తన బలాన్ని, యుక్తులను నమ్ముకున్నవాడు. కాలం కలిసి వచ్చి అవన్నీ చెల్లుబాటు అయ్యాయి కూడా. ప్రధాని అయినాక పరిస్థితి గురించి చెప్పనక్కర్లేదు.ఈ విధమైన సుదీర్ఘ నేపథ్యం దృష్ట్యా ఇప్పుడాయన ప్రస్తుత ఫలితాలను గురించి గాని, భాగవత్ వ్యాఖ్యల గురించి గాని పట్టించుకోనక్కర్లేదని భావించవచ్చునా? దానితో పాటు, తనంతట సర్దుబాటు అవసరమనుకుంటే అవి తానే తిరిగి పుంజుకోగలరని నమ్మవచ్చునా? సర్దుబాట్లు అవసరమని భావించే దానిని పైకి చూపకుండా, భాగవత్ విమర్శల కారణంగా ఆ పని కనిపించకుండా, మౌనంగా తన పద్ధతిలో తాను క్రమంగా చేయగలనా? ఏదైనా సాధ్యమే. మరి కొంత కాలం పాటు ప్రశ్న గమనిస్తే గాని ఈలపై స్పష్టత రాదు.ప్రస్తుతానికి మనకు కనిపిస్తున్నంత వరకు మాత్రం ప్రధాని మోడీపై ఎన్నికల ఫలితాలు, భాగవత్ ప్రసంగం ఎటువంటి ప్రభావాలు చూపడం లేదు. ఇందువల్ల రాగల కాలంలో ఆయనపై రాజకీయ ప్రభావాలు ఏ విధంగా ఉండవచ్చు? తన పరిపాలన, ధోరణుల ప్రభావం ప్రజలపై ఏ విధంగా పడవచ్చు? అన్నవి రెండు ప్రశ్నలు.అందుచేత సాధారణ రూపంలో ప్రజలకు సంబంధించి ఏమి వివరించననేది సరేసరి కాగా, ముఖ్యంగా ఇదే 2024తో పాటు రాగల రెండు సంవత్సరాలలో కలిపి సుమారు పది అసెంబ్లీలకు జరగనున్న ఎన్నికలలో ఏది కీలకం కానున్నది. ఆ అసెంబ్లీలు ఉత్తరాన, దక్షిణాన, పశ్చిమాన, తూర్పున దేశమంతటా విస్తరించి ఉన్నాయి. ఈ విధంగా మోడీ తో పాటు బిజెపికి, కనీసం పరోక్షంగానైనా సంఘ్ పరివార్కు మహా కీలకం అవుతాయి. ఆ తర్వాత మరి రెండున్నర సంవత్సరాలకు తిరిగి లోక్సభ ఎన్నికలు జరుగుతాయన్నది గుర్తించాలి. వీటన్నింటి దృష్ట్యా, మోడీ వ్యవహరణ ఏ విధంగా ఉండగలదు? తనలో అనేక మార్పులు వస్తాయా రావా అన్నది. మోడీకి ఏమైనా అమలు జరగకపోవచ్చు. ఆయన 2029 తర్వాత ఉండవచ్చు, ఉండకపోవచ్చు.పది అసెంబ్లీలలో తీవ్ర పరాజయాలు ఎదురైతే పార్టీ భవిష్యత్తు దృష్ట్యా తను స్వయంగా తప్పుకోవచ్చు లేదా ఆర్ఎస్ఎస్ తప్పించుకోవచ్చు. ఈ సాధ్యాసాధ్యాలపై ఊహాగానాలు ఎన్నయినా చేయచ్చు గాని అదొక వృథా ప్రయాస. కనుక ఆ విషయం వదలివేస్తే, జూన్ 10న ఒక విధంగా సాహసించి ఆ విధమైన బహిరంగ విమర్శలు చేసిన సర్ సంఘ్ చాలక్, ఈ లోపల తమ వైపు నుంచి ఏమైనా దిద్దుబాటు చర్యలు చేపట్టవచ్చా? ఎందుకంటే, మోడీ తాత్కాలికం, సంఘ్ పరివార్ శాశ్వతం. మోడీ సిద్ధాంతం, లక్షం తన వ్యక్తిగత అధికారం కావచ్చు. కానీ పరివార్ సిద్ధాంతం, లక్షం వేరే ఉన్నాయి. అవేమిటో అందరికీ తెలిసిందే. వాటితో మనం ఏకీభవిస్తాయా లేదా అన్నది వేరే చర్చ. కానీ ప్రస్తుతం మన ముందుకు వచ్చిన ప్రశ్నలను బట్టి, మోడీని పక్కన ఉంచుతూ తమ దీర్ఘకాలిక లక్షాల గురించి సంఘ్ పెద్దలు ఆలోచించవలసి ఉంటుంది.ఎన్నికల ఫలితాలు, మోడీ తీరుతెన్నులను బట్టి వారు ఈ ఆలోచనలు ఇప్పటికే మొదలు పెట్టినట్లు భావించే పొరపాటు ఉండకపోవచ్చు. ఆ పని జరగకపోతే అంతటి సంస్థ, ఇలాంటి వాటి గురించి, తమ ప్రధాని గురించి బహిరంగంగం ఆ విధమైన విమర్శలు చేయగల అవకాశం ఎంత మాత్రం ఉండదు. అది కూడా 2001 నుంచి ఇంత కాలం తర్వాత మొదటి సారిగా. కనుక, వారి దిద్దుబాటు ఆలోచనలేమిటన్నది మనకు మునుముందు గాని తెలిసి రాదు. అది కూడా కొంత వరకు మోడీ తనంతట తాను చేసుకోగల దిద్దుబాట్లు అంటూ ఏమైనా ఉంటే వాటిపై కూడా ఉండవచ్చు. అయితే, అదంతా అట్లుంచి సంఘ్ నాయకత్వం తనంతట తాను కొన్ని చర్యలు తీసుకోవడం అవసరం కావచ్చు. అవి, మోడీపై సమీక్షలకు, అవసరమైన కట్టడులకు స్పష్టమైన నిర్ణయం తీసుకోవటం. ఆ విషయం మోడీకి, పార్టీ అధ్యక్షునికి, ఇతర ముఖ్యులకు తెలియపరచటం. లోగడ వాజ్పేయీ, అద్వానీలతో తరచు సమీక్షా సమావేశాలు నిర్వహించి తగు సూచనలు చేసినట్లు మోడీ, అమిత్ షాలకు, పార్టీ అధ్యక్షులకు అదే విధమైన నియంత్రణ ఏర్పాటు చేయటం జరిగింది. ఇలా జరుగుతున్నట్లు సంఘ పరివార్లోని అన్ని సంస్థలతో పాటు కార్యకర్తల వరకు అన్ని దశలలోని వారికి సూచనలు చూడటం. ఇటువంటివి మోహన్ భాగవత్ తమ జూన్ 10 వ్యాఖ్యలకు తదనంతర చర్యలుగా చేయగలరా?

### కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్ గడువు పొడిగింపు

హైదరాబాద్,కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్ గడువును మరో రెండు నెలలు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల, బ్యారేజీలపై విచారణకు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ప్రభుత్వం

# ఉభయ రాష్ట్రాల సమస్యలపై చర్చించాలి

హైదరాబాద్,ఆర్థికస్థితి వెక్కిరిస్తున్న వేళ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీపై గురుతర బాధ్యతలు ఉన్నాయి. ఎన్నికల ముందు లేవనెత్తిన వివిధ సమస్యలను నెమరు వేసుకుని పరిష్కరించాల్సిన ఆవశ్యకత ఉంది. ప్రధానంగా ఆర్థిక క్రమశిక్షణ పాటించాల్సి ఉంది. ఉదార పథకాలను పక్కన పెట్టి బొక్కసం నిండుకునేలా మెల్లగా అడుగులు వేయాలి. అనేక పథకాలను సమీక్షించి కఠిన చర్యలు తీసుకుంటే తప్ప ఆర్థిక క్రమశిక్షణ సాధ్యం కాదు. ఇందులో ప్రధానంగా ధరణి అక్రమాలను నిరోధించాలి. రైతుబంధును సరళీకరించాలి. చిన్న, సన్నకారు రైతులకు మాత్రమే సాయం అందేలా చూడాలి. ఫామ్హౌజ్ల కోసం కొనుకున్న భూములకు రైతుబంధు అమలు చేయకుండా చూడాలి. కిలో రూపాయి బియ్యంపైనా సమీక్షించాలి. మార్కెట్లో బియ్యం ధరలు మండిపోతున్నాయి. ఈ క్రమంలో కిలో రూపాయి బియ్యం ఇవ్వడం దోచి పెట్టడమే తప్ప మరోటి కాదు. ఇబ్బడిముబ్బడిగా ఉన్న తెల్లకార్డులను తొలగించాలి. పేదరికంపై హేతుబద్ధత ఆధారంగా ముందుకు సాగాలి. డబ్బుల పందేరం చేసే కార్యక్రమం లేదా పథకం ఏదైనా సమీక్షించాల్సిందే. ఎస్సీ కార్పోరేషన్ను పునరుద్దరించి దళితులు స్వయంశక్తితో ఎదిగేందుకు వడ్డీరహిత రుణాలు ఇచ్చి వారిని ప్రోత్సహించాలి. అలాగే ఇబ్బడిముబ్బడిగా సలహాదారులను పెట్టే సంప్రదాయాన్ని పక్కన పెట్టాలి. వీటికి లక్షల్లో జీతాలు తగలేసి, ప్రభుత్వ ఖజానాను దివాళా తీయించడం మానుకోవాలి. ఇకపోతే విభజన సమస్యలపై కేంద్రంతో పోరాడి సాధించాలి. ఆనాడు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను పార్లమెంట్ వేదికగా నిలదీయడంలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపిలు ముందుండాలి. ఎపి విభజన జరిగాక ఇరు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు కేంద్రంపై ఒత్తిడి పెంచలేక పోయాయి. అందువల్ల కేంద్రం నిర్మాణా త్మక సహకారం అందించలేక పోయింది. ఎపి రాజధానిపై కేంద్రం చేతులెత్తేసింది. విశాఖ స్టీల్ ఆందోళనలను పట్టించుకోవడంలేదు. కడప ఉక్కును పక్కన పెట్టారు. బయ్యారం ఉక్కు ఊసే లేదు. ఇక ఏంచేశారో చెప్పడానికి ఏమీ లేదు. ఉభయరాష్ట్రాల మధ్య సమస్యలను పట్టించుకోలేదు. కృష్ణా, గోదావరి జలవివాదాన్ని కూడా సత్వరంగా పరిష్కరించాలన్న ఆలోచన చేయలేదు. విభజన సమస్యల పరిష్కారం పేరుతో కమిటీ వేసినా..విభజన హామీలపై మాత్రం కేంద్రం నోరు మెదపడం లేదు. దీనిపై ఈ రెండు రాష్ట్రాలు నేరుగానే పోరాడాల్సిన అవసరం ఇప్పుడు వచ్చింది. సమస్యలను నాన్చకుండా త్వరగా పోరాడితేనే మంచిది. స్థానిక బిజెపి నేతలు కూడా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సమస్యలు ప్రస్తావించి సాధించే తెలివిని ప్రదర్శించలేదు. దూకుడు రాజకీయాలతో, వారు చేస్తున్న విన్యాసాలు అభాసుపాలు చేస్తున్నాయి. ఈ క్రమంలో గత విభజన సమయంలో ఇచ్చిన హామీలను ముందుకేసి..అసలు కేంద్రం ఎందుకిలా వ్యవహరిస్తున్నదో నిలదీయాలి. విభజన హామీలు అమలు చేయకుండా కేంద్రం రాష్ట్రానికి ద్రోహం చేసినా వైసిపి పెద్దగా పోరాడలేదు. మోడీ బురిడీ కొట్టించి కాలయాపన చేయడంతో పదేళ్లు గడిపేశారు. గతంలో దీర్ఘకాలం బిజెపితో టిడిపి సాగించిన పొత్తు రాజకీయాలు ఇప్పుడు అవకాశంగా తీసుకోవాలి. ఇక్కడ కూటమి ప్రభుత్వం ఉన్నందున తగిన చొరవ తీసుకునేలా చంద్రబాబు కృషి చేయాలి. కృష్ణపట్నం జెన్కోను రాష్ట్ర ప్రభుత్వం అదానీకి ధారాదత్తం చేస్తున్నది. గంగవరం పోర్టును అప్పగించేశారు. సహకార చెక్కర, పాలసంఘాలను దెబ్బతీశాయి. ప్రత్యేకహోదాను పక్కనపెట్టి ఇద్దరూ కీచులాడుకున్నారు. నరేంద్రమోదీ నాయకత్వంలో ఎన్డిఎ మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చినందున గతంలో లాగా దూకుడు ప్రదర్శించకపోవచ్చు. కాబట్టి ఇరు తెలుగు రాష్ట్రాల నేతలు ఉమ్మడిగా పోరాటం చేస్తే మంచిది.తెలుగు రాష్ట్రాల భవిష్యత్ ఏమిటన్నది ఉమ్మడిగా చర్చించాల్సిన అవసరం ఉన్నది. ప్రధానంగా తెలంగాణకు సంబంధించి ఇక్కడి కాంగ్రెస్ గట్టిగా నిలదీయాల్సిందే. బిజెపి నేతలను కూడా నిలదీయాలి. లేకుంటే సమస్యలు సమస్యలుగానే ఉంటాయి.

# కేసీఆర్ బేజారు ....

హైదరాబాద్ : బిఆర్ఎస్ అంటే కేసీఆర్... కేసీఆర్ అంటే బిఆర్ఎస్. పార్టీ బలపడ్డా, బలహీనపడ్డా... అధికారంలోకి వచ్చినా, కోల్పోయినా... మంచయినా, చెడయినా అందరికి అతడే బాధ్యుడు. తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావం నుండి ఉద్యమం, రాష్ట్ర ఆవిర్భావం, రెండు సార్లు అధికారంలోకి రావడం, చివరకు టిఆర్ఎస్ కాస్త బిఆర్ఎస్ (భారత రాష్ట్ర సమితి) గా మారడం, అధికారం కోల్పోవడం... ఇలా అన్నిట్లోనూ కేసీఆర్ దే పాత్ర. కేసీఆర్ తర్వాత ఆయన కుటుంబసభ్యులదే పార్టీలోనూ, పాలనలోనూ పెత్తనం. దీంతో బిఆర్ఎస్ పార్టీని కల్వకుంట్ల కుటుంబ పార్టీగా గుర్తు చేశారు ప్రత్యర్థి పార్టీల నాయకులు. ఆ పార్టీలో ఎంత సీనియర్లయినా, ఎంతటి ప్రజాధరణ కలిగిన నాయకులైనా కేసీఆర్ సార్, కల్వకుంట్ల ఫ్యామిలీ చెప్పినట్లే నడుచుకోవాలి... కాదని ఎదిరిస్తే మరుక్షణమే మాజీ బిఆర్ఎస్ నాయకులు అయ్యేవారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ కు... ముఖ్యమంత్రి కేసీఆర్ కు చాలా తేడా ఉంటుందని ఆ పార్టీ నాయకులే చెబుతుండేవారు. ఉద్యమంలో ఏ నిర్ణయం తీసుకోవాలన్నా అందరినీ సంప్రదించేవాడట... మెజారిటీ అభిప్రాయం మేరకే నిర్ణయాలు తీసుకునేవారట. కానీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతర్వాత కేసీఆర్ పూర్తిగా మారిపోయాడని... ముఖ్యమంత్రిగా ఏకచత్రాధిపత్యం కొనసాగుతోందని అంటున్నారు.గత పదేళ్ళపాటు అటు పార్టీలో, ఇటు ప్రభుత్వంలోనూ ఆయనే సుప్రీం... ఆయన చెప్పిందే వేదం అన్నట్ల' పార్టీ, పాలన సాగింది. అయితే గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఓటమి తర్వాత పరిస్థితి పూర్తిగా మారిపోయింది. అధికారాన్ని కోల్పోయిన కేసీఆర్ పరిస్థితి పూలు అమ్మినచోట కట్టెలు అమ్మాల్సి వచ్చిందన్న సామెతలా తయారైంది. ఒక్కసారి చేజారగానే కేసీఆర్ కు షాక్ ల మీద షాక్ లు ఇస్తున్నారు బిఆర్ఎస్ నాయకులు. గతంలో కేసీఆర్ తో అత్యంత సన్నిహితంగా మెలిగినవారు సైతం ఆయనకు దూరం అవుతున్నారు. చివరకు గెలిచిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు సైతం కారు దిగి హస్తం గూటికి చేరుతున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో విజయంతో మంచి జోష్ మీదున్న కాంగ్రెస్ కేసీఆర్ ను చావుదెబ్బ తీయాలని చూస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపించి బిఆర్ఎస్ నాయకుల కోసం ఆపరేషన్ ఆకర్ష్ చేశారు. దీంతో బిఆర్ఎస్ కాంగ్రెస్ లోకి భారీ వలసలు కొనసాగుతున్నాయి. ఎప్పుడూ కేసీఆర్ తో వుండే సీనియర్లు కేశవరావు, పోచారం, శ్రీనివాస్ రెడ్డి, కడియం శ్రీహరి వంటివారే బిఆర్ఎస్ ను వీడరంటే ఆ పార్టీ పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

ఇప్పటివరకు బిఆర్ఎస్ ను వీడిన నాయకులు వీరే..:

కేశవరావు, ఆయన కూతురు విజయలక్ష్మి : బిఆర్ఎస్ పార్టీలో కేసీఆర్ కుటుంబసభ్యులు కాకుండా ఇంకెవరికైనా తగిన గుర్తింపు దక్కిందంటే అది కె. కేశవరావుకే. ఆయనను రెండుసార్లు రాజ్యసభకు పంపించి ఎంపీని చేసారు... పెద్దల సభలో బిఆర్ఎస్ పక్ష నేతగా కేసీఆర్ చేసారు. అంతేకాదు ఆయన కూతురు గద్వాల విజయలక్ష్మిని హైదరాబాద్ మేయర్ గా చేసారు కేసీఆర్. ఇలా పదవులే కాదు ఎప్పుడూ తనవెంటే వుంచుకుంటూ ఎవరికీ ఇవని గౌరవం ఇచ్చారు కేసీఆర్. ఇలా అధికారం వున్నంతకాలం కేసీఆర్ వెన్నంటివున్న కేశవరావు బిఆర్ఎస్ ఓడిపోగానే కూతురితో కలిసి కాంగ్రెస్ లో చేరారు.

కడియం శ్రీహరి, ఆయన కూతురు కావ్య :లోక్ ఎంపీగా వున్న కడియంను తీసుకొచ్చి అనూహ్యంగా డిప్యూటీ సీఎంను కేసీఆర్ చేసారు.

# ఉమ్మడి జిల్లాలో చురుకుగా కాంగ్రెస్



నిజామాబాద్, ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ బలోపేతానికి నేతలకు అవకాశం దొరికింది.ఇప్పటికే అంతా మళ్లీ పాతగూటికి చేరుతున్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో సత్తా చాటేలా అడుగుల వేస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో గత ఆరనెలలుగా ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ కార్యకలాపాలు పెరిగాయి. ఇప్పుడు కార్యకర్తలు కూడా ధైర్యంగా కార్యక్రమాలను ముందుకు తీసుకుని వెళుతున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడం, షబ్బీర్ అలీ ప్రభుత్వ సలహాదారు కావడంతో అనేక కార్యక్రమాలకు అవకాశం ఏర్పడింది. జిల్లాకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీమంత్రి షబ్బీర్ అలీ ఇప్పటికే పలు కార్యక్రమాలతో ముందుకు సాగుతున్నారు. జిల్లాలో పార్టీ విస్తరణకు గల అవకాశాలను అందిపుచ్చు కుంటున్నారు. ప్రధానంగా జిల్లాలో పసుపు, ధాన్యం, ఎర్రజొన్న రైతుల సమస్యలపై పోరాడడం ద్వారా రైతుల్లో కొంత సానుభూతిని సాధించారు. ఈ విషయాల్లో బిఆర్ఎస్, బిజెపిలు విఫలం అయ్యాయని షబ్బీర్ అలీ అభిప్రాయప డ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో రైతు సంక్షేమానికి పెద్దపీట వేసామని అన్నారు. త్వరలోనే రుణమాఫీతో వారిలో మరింత భరోసా పెరగనుంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో రైతులకు ఒకే దఫాలో రూ.2లక్షల రుణమాఫీ చేస్తామన్న హామీకి అడుగు పడుతోంది. ఉపాధిహామీ పథకాన్ని వ్యవసాయ అనుసంధానం, పంట బీమా, వరికి క్వింటాల్‌కు రూ.2500 చెల్లిస్తామన్నారు. రేవంత్ రెడ్డి కూడా ఇప్పటికే పసుపు రైతుల పోరాటానికి మద్దతుగా నిలిచి ఇక్కడి కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహం నింపారు. ఎన్నికల ఫలితాలు కూడా అనుకూలంగా రావడంతో ఇంతకాలం స్తబ్దుగా ఉన్న కాంగ్రెస్ కార్యకర్తలకు నయాజోష్ వచ్చిందని షబ్బీర్ అలీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గతంలో ఆర్మూర్ లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజీవ్ రైతు భరోసా దీక్ష విజయవంతమైంది. ఆశావహులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. దీనికితోడు మాజీ ఎంపీ మధుయా ష్కీ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్ ల వల్ల అదనపు బలంగా మారింది. జిల్లా రాజకీయాల్లో వీరు కూడా తమవంతుగా ఉత్సాహం నింపుతున్నారు. మధుయాష్కీ నిజామాబాద్ పార్లమెంట్ నుంచి రెండు పర్యాయాలు ప్రాతినిథ్యం వహించారు. ఆయనకు అధినాయకులతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. అలాగే, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌గౌడ్‌తో నాయకులకు, కార్యకర్తలకు చనువు వుంది. ఎన్ఎస్‌యూఐ నాయకుడిగా ఉన్నప్పటి నుంచి అందరితో సంబంధాలు ఉన్నాయి. మొత్తంగా పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని భావిస్తున్నారు. ఈ క్రమంలో పార్టీలో క్రియాశీలకంగా ఉండాలని చాలామంది ముందుకు వస్తున్నారని అన్నారు. గత మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ ప్రభావం ఏ మాత్రం కనిపించలేదు. అనేక చోట్ల పోటీ చేయడానికి అభ్యర్థులు కూడా దొరకలేదు. కాంగ్రెస్‌కు నాయకత్వ కొరత ఉండడంతో అనేక మంది బీజేపీ వైపు మొగ్గు చూపారు. ఆ పార్టీ టికెట్ కోసం పోటీ పడ్డారు. స్థానికంగా కాంగ్రెస్ నాయకులను పట్టించుకునే వారు లేకపోవడంతో నిరుత్సాహానికి గురయ్యారు. ఈ సమస్యలు ఇక ఉండవని షబ్బీర్ అభిప్రాయపడ్డారు. మెల్లగా పాతవారందరూ మళ్లీ కాంగ్రెస్ పార్టీ గూటికి వస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి వెళ్లిన వారికి ఇప్పుడు మళ్లీ అవకాశం వచ్చింది. ముమ్మందు స్థానిక ఎన్నికలు ఉండడంతో పరిస్థితి మారుతోంది. స్థానిక ఎన్నికల్లో జిల్లాలో బలం చాటుతామని షబ్బీర్ అలీ కూడా ధీమాగా ఉన్నారు.

# వలస ఎమ్మెల్యేలకు మంత్రి వర్గంలోకి నో ఛాన్స్ ...



హైదరాబాద్,మంత్రి పదవి ఆశించి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేల ఆశలు ఆవిరైనట్లేనా? అనే సందేహాలు తలెత్తుతున్నాయి. కాంగ్రెస్ బీఫాంపై గెలిచిన వారికే కేబినెట్ లో చోటు అంటూ సీఎం రేవంత్ రెడ్డి తాజాగా ఢిల్లీలో మీడియాతో చిట్ చాట్ చేస్తూ చేసిన వ్యాఖ్యలు మంత్రివర్గంలో చోటు ఆశించి పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను తీవ్ర నిరాశకు గురిచేసినట్లు సమాచారం.

తాజా ఊహాగానాలకు సీఎం చెక్

ఇప్పటికే బీఆరెస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో ఆరుగురు ఎమ్మెల్యేలు చేరారు. ఇందులో సీనియర్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్, పోచారం శ్రీనివాస్ రెడ్డి మంత్రి పదవులు ఆశించినట్లు వార్తలు వెలువడిన నేపథ్యంలో వారి ఆశలు గల్లంతయ్యాయి. వీరికి మంత్రి వర్గంలోకి చేరే దారులు మూసుకుపోయాయి.బీఆరెఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన కడియం ఆయన కూతురుకు ఎంపీ టికెట్ తోపాటు, మంత్రి పదవి హామీతో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారనే వార్తలు వచ్చాయి. అదే విధంగా ఇటీవల కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న పోచారం శ్రీనివాస్ రెడ్డి కూడా తనకు మంత్రి పదవి, కుమారుడికి ఉన్నత స్థాయి పదవి ఆశించినట్లు ప్రచారం జరిగింది. దానం నాగేందర్ ఇప్పటికే ఎంపీగా పోటీ చేసి ఓటమిపాలయ్యారు. ఆయన కూడా మంత్రివర్గంలో స్థానం ఆశించినట్లు చర్చ జరిగింది. దీనికి బలం చేకూరుస్తూ.. సీఎం రేవంత్ రెడ్డి సైతం వీరికి రాజకీయాల్లో అపార అనుభవం ఉందని, సముచిత స్థానం కల్పిస్తామని ప్రకటించారు. దీంతో వీరికి తప్పకుండా మంత్రివర్గంలో స్థానం లభిస్తుందని భావించారు. కానీ తాజాగా సీఎం ప్రకటనతో దారులు మూసుకుపోయ

కాంగ్రెస్ అధిష్టానం గట్టి నిర్ణయం?

శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో మీడియాతో చిట్ చాట్ తో కాంగ్రెస్ పార్టీలోకి వలస వస్తున్న నేతలకు మంత్రి పదవులు ఇచ్చేది లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ బీ ఫాంపై గెలిచిన అభ్యర్థులకు మాత్రమే క్యాబినెట్ విస్తరణలో స్థానం లభిస్తుందని తేల్చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ లో అంతర్గత విభేదాల నేపథ్యంలో కేవలం కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన వారికే మంత్రి వర్గంలో అవకాశం ఇవ్వాలని అధిష్టానం నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఈ కారణంగానే కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక పరిస్థితుల్లో మాత్రమే ఎమ్మెల్యేలను తమ పార్టీలోకి చేర్చుకుంటున్నట్లు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అధిష్టానం కూడా ఇదే విధానంతో ఉన్నట్లు చెబుతున్నారు. గతంలో తమ పార్టీ నుంచి బీఆరెఎస్ లో చేరిన ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇచ్చిన సందర్భంలో విమర్శలు చేసిన నేపథ్యంలో ఈసారి తమ పార్టీలో చేరే వారికి ఇతరత్రా స్థానాలు కేటాయించాలని మంత్రివర్గంలో మాత్రం అవకాశం కల్పిస్తే విమర్శలకు తావిచ్చినట్లు అవుతుందని భావిస్తున్నట్లు సమాచారం. పైగా సొంత పార్టీలో కూడా మంత్రివర్గంలో స్థానం ఆశించిన నేతలు ఆవేదనకు లోనయ్యే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నారు.

జీవన్ రెడ్డి ఎపిసోడ్‌తో పునరాలోచన

తాజాగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పార్టీలో చేరిన సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నేత ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి తీవ్రంగా స్పందించిన విషయం తెలిసిందే. ఒక దశలో ఆయన పార్టీని వీడుతారనే చర్చ జరిగింది. పార్టీలో కొనసాగుతానని చెప్పినప్పటికీ ఎమ్మెల్సీగా రాజీనామా చేయడం వల్ల కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టకు నష్టం వాటిల్లుతుందని భావించిన అధిష్టానం హుటాహుటిన ఆయనతో సంప్రదింపులు జరిపారు. చివరికి ఢిల్లీ స్థాయిలో బుజ్జగింపులు చేపట్టిన తర్వాత కానీ జీవన్ రెడ్డి వెనక్కి తగ్గలేదు. రానున్న రోజుల్లో పార్టీలోని ఇతర ప్రాంతాల్లోని నేతలు కూడా ఈ విధంగా స్పందించే అవకాశం మరోసారి ఇవ్వకూడదని అధిష్టానం భావిస్తున్నట్లు సమాచారం. అందుకే ప్రభుత్వం తమ చేతుల్లోనే ఉన్నందున పార్టీలో చేరే ఎమ్మెల్యేలకు ఇతరత్రా ఉన్నత స్థాయి పదవులతో గౌరవించాలని, మంత్రివర్గంలో మాత్రం ఫిరాయించిన ఎమ్మెల్యేలకు స్థానం కల్పించకూడదని ఆలోచనతో ఉన్నట్లు కాంగ్రెస్ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ కారణం తోటే సీఎం రేవంత్ రెడ్డి కూడా కాంగ్రెస్ బీఫామ్ పై గెలిచిన వారికి మాత్రమే మంత్రివర్గంలో స్థానం కల్పిస్తామని స్పష్టం చేసినట్లు భావిస్తున్నారు. ఇదే మాట మీద కట్టుబడి ఉంటారా లేదా ప్రత్యేక మినహాయింపు పేరుతో ఎవరికైనా అవకాశం కల్పిస్తారా? అనేది రానున్న రోజుల్లో తేలేనుంది.

# ప్రత్యేక హోదా అస్త్రం తీసిన నితీష్...

న్యూఢిల్లీ,కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం రెండు ఊత కర్రల మీద నిలబడింది. మెజారిటీ సొంతంగా రాని పరిస్థితుల్లో ఒక వైపు బీహార్ ముఖ్యమంత్రి జేడీయూ అధినేత నితీష్ పార్టీ సహకారంతో మరో వైపు ఏపీలోని టీడీపీ అధినేత చంద్రబాబు పార్టీ అండతోనే కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు అయింది.జూన్ 9న కేంద్ర ప్రభుత్వం ప్రమాణం చేసింది. ఇంకా నెల రోజులు కూడా కాలేదు కానీ బీహార్ సీఎం నితీష్ కుమార్ ప్రత్యేక హోదా డిమాండ్ ని పెట్టారు. ఇది తీర్చాల్సిందే అని ఆయన కోరారు. ఒక విధంగా అల్టిమేటం లాంటిదే అని కూడా అనుకోవచ్చు.బీహార్ లో ప్రత్యేక హోదా డిమాండ్ చాలా కాలంగా ఉంది వెనుకబడిన రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ప్రత్యేక హోదా అవసరం అని అక్కడి రాజకీయ పార్టీలు భావిస్తున్నాయి. అయితే ఇన్నాళ్ళు అది వట్టి డిమాండ్ గానే ఉండిపోయింది. ఇపుడు కేంద్రంలో తమ మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటు అయింది. ఇంతకంటే మించిన తరుణం వేరొకటి ఉండబోదు అని భావించే నితీష్ అతి పెద్ద మెలిక పెట్టేశారు అని అంటున్నారు.తాజాగా జరిగిన ఆ పార్టీ జాతీయ సమావేశంలో ఈ మేరకు తీర్మానం పెట్టి ఆమోదించారు. బీహార్ కి ప్రత్యేక హోదా అయినా ఇవ్వాలి లేదా ఆర్థిక ప్యాకేజీ అయినా ఇవ్వాలని కోరుతూ తీర్మానించారు. అయితే దీని కంటే ముందు గత ఏడాది నవంబర్ లోనే అప్పటి రాష్ట్ర మంత్రివర్గం బీహార్ కి ప్రత్యేక హోదా ఇవ్వాలని తీర్మానిస్తూ ఆమోదం కూడా తెలిపింది.ఆనాటికి చూస్తే నితీష్ ఆర్జేడీ కాంగ్రెస్ తో కలసిన సంకీర్ణ ప్రభుత్వంలో ఉన్నారు. అయితే ఈసారి మాత్రం ఎన్డీయే మిత్రుడుగా కాదు కేంద్ర ప్రభుత్వానికి కీలక భాగస్వామిగా ఉన్నారు. దాంతో పార్టీ ఈ తీర్మానాన్ని ఆమోదించి కేంద్రానికి పంపిస్తోంది అని అంటున్నారు.కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వంలో 12 మంది జేడీయూ సభ్యులు ఉన్నారు. ఎన్డీయేలో జేడీయూ మూడవ అతి పెద్ద పార్టీగా ఉంది. దాంతో పాటు ఎన్డీయేకు కేంద్రంలో బొటా బొటీ మెజారిటీ ఉంది. నితీష్ కుమార్ ఈ మ్యాజిక్ ఫిగర్ ని చూసి తమ అవసరాన్ని గుర్తు పెట్టుకుని మరీ కేంద్రాన్ని ఈ మేరకు డిమాండ్ చేయగలుగుతున్నారు అని అంటున్నారు.ఇదిలా ఉంటే బీహార్ కి ప్రత్యేక హోదా కావాలన్న డిమాండ్ చాలా పాతది అని జేడీయూ సీనియర్ నేతలు చెబుతున్నారు. రాష్ట్ర అభివృద్ధి వేగవంతం కావాలంటే ప్రత్యేక హోదా ఇచ్చి తీరాల్సిందే అని వారు అంటున్నారు. అయితే ప్రత్యేక హోదాకు కేంద్రంలోని బీజేపీ వ్యతిరేకంగా ఉంది. అది కాస్తా బయటకు తీస్తే తేనే తుట్టెను కదల్చినట్లే అని



భావిస్తోంది.ఇప్పటికే బీహార్ తో పాటు ఒడిశా కూడా ప్రత్యేక హోదా డిమాండ్ చేస్తున్నాయి. ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తామని ఉమ్మడి ఏపీని విభజించిన నేపథ్యంలో అప్పటి యూపీఏ ప్రభుత్వ సారథి మన్మోహన్ సింగ్ పార్లమెంట్ సాక్షిగా హామీ ఇచ్చారు. అయిదేళ్లు కాదు పదేళ్ళు ఇవ్వాలని బీజేపీ నాడు కోరింది. ఇక బీజేపీ కూడా 2014 ఎన్నికల ప్రచారంలో ప్రత్యేక హోదా ఇస్తామని ఏపీలో చెప్పింది.అయితే కాలక్రమంలో ప్రత్యేక హోదా ముగిసిన అధ్యాయం అని ప్రకటించింది కానీ ఏపీలో ఈ రోజుకీ ప్రత్యేక హోదా ఆకాంక్షలు అయితే ప్రజలలో ఉన్నాయని అంటున్నారు. ఇపుడు కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఏపీలోని టీడీపీ మద్దతుతోనే ఏర్పాటు అయింది కాబట్టి ఇదే హోదాను సాకారం చేసుకునే సమయం అని అంటున్నారు. నితీష్ కుమార్ ఎలాంటి సంకోచం లేకుండా ప్రత్యేక హోదా డిమాండ్ పెట్టారు. దాంతో చంద్రబాబు కూడా పెట్టాల్సిందే అని అంటున్నారు.మొత్తానికి నితీష్ కేంద్రం మీద ఒత్తిడి తెస్తే ఆ ప్రభావం ఏపీ మీద కూడా పడుతుంది. ఇలా రెండు కీలక భాగస్వామ్య పార్టీలు ప్రత్యేక హోదా కోరితే మోడీ ప్రభుత్వం ఏమి చేస్తుంది అన్నది ఒక చర్చగా ఉంది. మోడీ సర్కార్ కి ఇది కచ్చితంగా ఇబ్బందికరమైన పరిస్థితి అని అంటున్నారు హోదా కాకపోతే ప్యాకేజీ అయినా ఇవ్వాలని కూడా కోరుతున్నారు. అది ఇవ్వాలన్నా కేంద్రం ఉదారంగా ముందుకు రావాలిఈ రెండు రాష్ట్రాల విషయంలోనే కేంద్రం చర్యలు తీసుకుంటే మిగిలిన రాష్ట్రాలు కూడా ఇదే విధంగా డిమాండ్ చేస్తాయి. మొత్తానికి మోడీ సర్కార్ కి నెల రోజుల హనీమూన్ టైం కూడా లేకుండా నితీష్ గట్టి డిమాండే పెట్టారని అంటున్నారు.

# మణిపూర్ ముఖ్యమంత్రి మార్పు?.. అదేమీ లేదన్న : బీరేన్‌సింగ్



న్యూఢిల్లీ : ఏడాదికిపైగా హింసాత్మక ఘటనలతో అల్లాడుతున్న మణిపూర్‌లో రాజకీయ నాయకత్వ మార్పుపై పెద్ద ఎత్తున ఊహాగానాలు వస్తున్నాయి. మరోవైపు పలువురు బీజేపీ, దాని మిత్రపక్ష పార్టీల ఎమ్మెల్యేలు ఢిల్లీలో మకాం వేయడం ఈ ఊహాగానాలకు బలం చేకూర్చుతున్నది. అయితే.. ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ మాత్రం తాను రాజీనామా చేసే ప్రసక్తే లేదని తేల్చి చెబుతున్నారు. బీజేపీలోని పలువురు ఎమ్మెల్యేలతోపాటు.. భాగస్వామ్యపక్షం నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్‌పీపీ), నాగా పీపుల్స్ ఫ్రంట్ (ఎన్‌పీఎఫ్) ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి రాజీనామాకు డిమాండ్ చేస్తున్నట్టు మీడియాలో వార్తలు వస్తున్నాయి. జూన్ మొదట్లో ఢిల్లీలో మణిపూర్ భద్రతపై కేంద్రం ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశానికి బీరేన్‌సింగ్ హాజరుకాలేదు. ఆ సమయంలోనే ఆయన రాజీనామా చేసే అవకాశాలపై చర్చ జరిగింది.అయితే.. బీరేన్‌సింగ్ మాత్రం తనను ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పించేందుకు ఎలాంటి ప్రయత్నాలు జరుగటం లేదని స్పష్టంచేశారు. 'నన్ను గురువారం దాదాపు 35 మంది ఎమ్మెల్యేలు కలిశారు. ప్రధాని, హోం మంత్రితో సమావేశానికి అపాయింట్‌మెంట్ కోరాలని నిర్ణయం తీసుకున్నాం. అంతే' అని ఆయన పేర్కొన్నట్టు హిందూ పత్రిక తెలిపింది. ఈ సమావేశం కోసం తాను త్వరలో ఢిల్లీ వెళ్లబోతున్నట్టు బీరేన్‌సింగ్ చెప్పారు. 'అపాయింట్‌మెంట్ తీసుకునే బాధ్యతను ఎమ్మెల్యేలు నాకు అప్పగించారు. అయితే.. పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నందున పని ఒత్తిడి ఉండటంతో ఇప్పుడు వెళ్లి వాళ్లను ఇబ్బంది పెట్టడం ఎందుకని నేను భావించాను. సమావేశం జరిగేటప్పుడు నేను కూడా వెళతాను. కానీ.. కొందరు ముందే వెళ్లారు. దానికి నా రాజీనామాతో సంబంధం లేదు.' అని బీరేన్‌సింగ్ చెప్పినట్టు ఎన్డీటీవీ పేర్కొన్నది. ఎన్డీయే ప్రభుత్వ తొలి వందరోజుల్లో ప్రాధమ్యాల జాబితాలో మణిపూర్‌ను చేర్చినందుకు ప్రధాని, హోంమంత్రికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.జాతుల కలహాలతో కల్లోలితమైన మణిపూర్‌లో ప్రస్తుత పరిస్థితిపై కొద్ది రోజుల క్రితం మణిపూర్ బీజేపీ ప్రెసిడెంట్ ఏ శారదాదేవి హోంమంత్రి అమిత్‌షాతో సమావేశమై విస్తృతంగా చర్చించారు. మణిపూర్ ప్రజల ఆకాంక్షలను తెలియజేశానని, రాష్ట్రంలో శాంతి నెలకొనేలా శాశ్వత పరిష్కారంపై వెంటనే శ్రద్ధ పెట్టాలని కోరినట్టు ఎక్స్‌లో శారదాదేవి తెలిపారు.

# ఆలీ ఏం సాధించినట్లు?



అమరావతి,కమెడియన్ అలీ రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు చేసిన ప్రకటన ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. గత ఐదేళ్ల నుంచి ఆలీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్న సంగతి తెలిసిందే. 2019 ఎన్నికల ముంగిట అతను జనసైనికులకు పెద్ద షాకిస్తూ వైసీపీలో చేరిపోయాడు. పవన్ కళ్యాణ్‌కు దశాబ్దాల నుంచి అత్యంత ఆప్తమిత్రుల్లో ఒకడిగా కొనసాగిన ఆలీ.. జనసేనలో చేరి ఎమ్మెల్యేగా పోటీ చేస్తాడని అనుకుంటే అనూహ్యంగా వైసీపీకి జై కొట్టడం చాలామంది జీర్ణించుకోలేకపోయారు.జనసేనలో చేరకపోయినా ఓకే కానీ.. వైసీపీలో చేరడమే వారికి రుచించలేదు. ఆ పార్టీలో చేరడానికి ముందు ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తనకు మంత్రి పదవి ఇచ్చే పార్టీలోనే చేరతానని పేర్కొనడం అప్పట్లో చర్చనీయాంశమైంది. ఐతే వైసీపీలో చేరిన ఆలీకి గత రెండు ఎన్నికల్లోనూ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వలేదు. వేరే చెప్పుకోదగ్గ పదవీ ఇవ్వలేదు. 2024 ఎన్నికలకు ఏడాది ముందు ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారు పేరుతో ఏదో మొక్కుబడిగా ఓ పదవి ఇచ్చాడు జగన్. దాంతో ఆలీ ఏం బావుకున్నాడన్నది ఆయనకే తెలియాలి. ఒక ఏడాది పదవి అనుభవించి ఇప్పుడు వైసీపీ ఎన్నికల్లో చిత్తుగా ఓడిపోగానే ఆ పార్టీకే కాక రాజకీయాలకూ టాటా చెప్పేశాడు. వైసీపీలో ఉండి ఆయన బావుకున్నది పెద్దగా ఏమీ లేదు.దాని వల్ల సినిమా కెరీర్ దాదాపుగా ముగిసిపోయిందనే చెప్పాలి. ఆ పార్టీలో ఆయనకు దక్కిన ప్రాధాన్యం అంతంతమాత్రం. ఈ ఐదేళ్ల పొలిటికల్ స్టింట్ లేకపోయి ఉంటే ఆలీకి పవన్‌తో మంచి సంబంధాలుండేవి. ఒకవేళ జనసేనలో చేరి పార్టీ కోసం పని చేసి ఉంటే ఇప్పుడు వైభవం చూసేవాడు. ఇండస్ట్రీలో ఉన్న మంచి పేరు, జనాల్లో ఫాలోయింగ్ కూడా ఉండేది. వైసీపీలో చేరడం ద్వారా పవన్ అభిమానుల అభిమానాన్ని కోల్పోయాడు. ఇండస్ట్రీలో కూడా పేరు చెడగొట్టుకున్నాడు. మొత్తంగా చూస్తే వైసీపీలోకి రావడం ద్వారా ఆలీ ఏం సాధించాడు అంటే ఏమీ లేదని చెప్పవచ్చు.

## కాంగ్రెస్ విమర్శలకు బిజెపి కౌంటర్

న్యూఢిల్లీ, భారీ వర్షాల కారణంగా దిల్లీలోని అంతర్జాతీయ విమానాశ్రయం టెర్మినల్-1 పైకప్పులో కొంతభాగం శుక్రవారం కూలిన సంగతి తెలిసిందే. ఇది జరిగిన 24 గంటల్లోనే గుజరాత్‌లోని రాజ్‌కోట్ విమానాశ్రయం లో పైకప్పుగా ఏర్పాటు చేసిన టెంట్ ఊడిపడిపోయింది. దీంతో వరుస ఘటనలను ఉద్దేశిస్తూ కేంద్రంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. వీటికి భాజపా గట్టి కౌంటర్ ఇచ్చింది. ఈ ఘటనకు నెహ్రూను నిందించొద్దని, ఎందుకంటే ఆయన విమానాశ్రయాలు కట్టించలేకపోయారని ఎద్దేవా చేసింది. గుజరాత్‌లో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో రాజ్‌కోట్ ఎయిర్‌పోర్ట్‌లో నీరు నిలవకుండా ఉండేందుకు మరమ్మతు పనులు చేస్తున్నారు.

# జగన్ ఓటుబ్యాంక్ వ్యూహంతో రాష్ట్రం కుదేలు

అమరావతి, వైఎస్ జగన్మోహన్ రెడ్డి వివిధ పథకాలతో ప్రజలను ఓటుబ్యాంక్‌గా మార్చుకునే యత్నంలో రాష్ట్రాన్ని దివాళా తీయించారు. ఐదేళ్లపాటు యధేచ్ఛగా సాగిన పందేరం ఇప్పుడు ఎపిని కోలుకోకుండా దెబ్బతీసింది. కేవలం తదుపరి అధికారం తనదే కావాలన్న లక్ష్యంతో పథకాలను అమలు చేసినా ఫలించలేదు. అయితే చేసిన నిర్వాకం వల్ల ఇప్పుడు ఎపి ఆర్థికంగా కోలుకోలేని దశకు చేరింది. ఓ వైపు విపక్ష టిడిపిని దెబ్బతీస్తూ, కేసులతో వారి క్యాడర్‌లో భయాలను పెంచడానికి మాత్రమే పోలీస్ వ్యవస్థను, అధికార వ్యవస్థను వాడుకున్నారు. మరోవైపు నేతలపై పలు కేసులను నమోదు చేసిన్న తీరు కేవలం ఓటుబ్యాంకును పదిలం చేసుకునేవిగా ప్రజలు గుర్తించారు. తెలుగుదేశం పార్టీని దెబ్బకొడితే రాజకీయంగా ఎదురు ఉండదన్న భ్రమలో జగన్ బోల్తాపడ్డారు. ఆయా సామాజికవర్గాల మద్దతు తనకు లభించేలా చేసిన విన్యాసాలు పనికి రాకుండా పోయాయి. హామీల అమలు పేరిట ప్రజాధనాన్ని జగన్మోహన్‌రెడ్డి పంచిపెట్టారు. విమర్శలు వచ్చినా జగన్ మాత్రం లెక్క చేయలేదు. ఇది క్విడ్‌ప్రో అని మాజీ ఎంపి ఉండవల్లి అరుణ్ కుమార్ లాంటి వారు టుగానే విమర్శించినా లెక్కచేయలేదు. దీనివల్ల ప్రజలలో తనకు మంచి పేరు వస్తుందన్న ధీమాలో ఆయన రాష్ట్రాన్ని గాడి తప్పించారు. ఇప్పుడు 14 లక్షల కోట్ల అప్పు ఉందని అంటున్నారు. ఇది తీర్చడం అంత ఆషామాషీ కాదు. తెలంగాణలో కెసిఆర్, ఎపిలో జగన్ పోటీపడి అప్పులు చేసి రాష్ట్రాలను గుల్ల చేశారు. విభజన తరవాత ఇలాంటి నేతల కారణంగా రెండు రాష్ట్రాలు పూర్తిగా కుదలేయ్యాయి. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను గమనించిన వారు. పాలనలో పెద్దగా మార్పు కనిపించకున్నా పథకాల పేరుతో పందేరం సాగించారని విమర్శలు చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉన్నప్పటికీ, పథకాల అమలు విషయంలో వెనకడుగు వేయకపోవడం జగన్మోహన్‌రెడ్డి అనుభవ రాహిత్యానికి, స్వార్థానికి పరాకాష్టగా చూడాలి. పటిష్టమైన ఓటు బ్యాంక్‌ను నిర్మించుకోవడమే ఈ పథకాల అమలు వ్యూహమని రాజకీయ విశ్లేషకులు సైతం అప్పుడే హెచ్చరించారు. కానీ చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా ఇప్పుడు ఎపిలో పరిస్థి ఏర్పడిందని ప్రజలు కూడా అంగీకరిస్తున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉన్నప్పటికీ సమర్థుడైన చంద్రబాబు దీనిని గట్టెక్కించే పనిలో పడ్డారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అనుమతించక



పోయినా ప్రజాధనాన్ని పంచిపెట్టే కార్యక్రమాన్ని కొనసాగించాలన్న ఆలోచనలకు దూరంగా ఉండాలి. దివంగత వైఎస్ కూడా ఇలాగే ప్రజల్లో మంచి పేరు సంపాదించారు. అదే ఆయనను ఉమ్మడి ఎపిలో రెండోసారి అధికారంలోకి తీసుకుని వచ్చింది. అయితే అదేపనిగా ఆయన ఎప్పుడూ డబ్బుల పందేరం చేయలేదు. ప్రజల సంక్షేమంతో పాటు అభివృద్దిని కూడా ముందుకు తీసుకుని వెళ్లారు. పథకాల అమలుతోపాటు సోషల్ ఇంజనీరింగ్ ద్వారా బలమైన ఓటు బ్యాంకును నిర్మించు కోవడానికి జగన్ వేసిన ఎత్తుగడలు ఎలా ఉన్నా ఎపిని కలోలుకోలేని దెబ్బతీసింది. ఉపాధి, ఉద్యోగ రంగాలు దెబ్బతిన్నాయి. పారిశ్రామిక రంగం కుదేలయ్యింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అనుమతించ కపోయినా ప్రజాధనాన్ని పంచిపెట్టే కార్యక్రమాన్ని కొనసాగించారు. తద్వారా ప్రజలలో మంచి పేరు తెచ్చుకోవాలనీ జగన్ భావించారు. కానీ ప్రజలు అసలు విషయం గుర్తించి పాతరేశారు. మరోవైపు కెసిఆర్ మాయలోపడి తెలంగాణలో అమలు చేస్తున్న పథకాలు కాపీ కొడుతూ వచ్చారు. వాస్తవ పరిస్థితిని ముఖ్యమంత్రి జగన్ పట్టించుకోవడం లేదనీ సర్వత్రా విమర్శలు వచ్చినా పెడచెవిన పెట్టారు. జీతాలు చెల్లించడానికి కూడా నిధులు లేకుండా చేసుకున్నారు. వీటన్నింటిని పరిశీలించి పరిష్కరించే బృహత్తర బాధ్యత ఇప్పుడు చంద్రబాబుపై పడింది. ఓ వైపు సంఓఏమం కొనసాగిస్తూనే అభివృద్దిని పరుగులు పెట్టించాలి. పోలవరం, రాజధాని అమరావతిలను పట్టాలకెక్కించాలి. పారిశ్రామిక పురోగతి సాధించాలి.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com